జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

మాస్టర్ కీ TV (అంబేద్కర్ TV) ఛానల్
కావలెను
Senior Anchor
Graphic Designer
Sub-Editor
Marketing Manager
అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
ఆసక్తిగలవారు
ఈ క్రింది నెంబర్లల్లో సంప్రదించగలరు
8886656884, 9948725373

సంపుటి 12 సంచిక 227 విశాఖపట్నం | మంగళవారం 04 మే 2021 | 8 పేజీలు | వెల : 5.00

## రేపటి నుంచి ఏపీలో ఆంక్షలు!



అమరావతి,మే 03, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కోవిడ్-19 నియంత్రణ కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కోవిడ్‌పై సమీక్షలో సీఎం వైఎస్ జగన్ పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో కరోనా కేసుల సంఖ్య తగ్గించడం, బెడ్‌ల కొరత నివారించేందుకు అవసరమైన చర్యలపై సీఎం చర్చించినట్టు తెలుస్తోంది. చర్చల అనంతరం సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. కరోనా వ్యాప్తిని అరికట్టేందుకు రేపు (బుధవారం) నుంచి పగటి పూట కూడా కర్ఫ్యూ విధించాలని నిర్ణయించారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే షాపులకు అనుమతి ఇవ్వనున్నారు. 12 గంటల తర్వాత అత్యవసర సేవలు మాత్రమే అందుబాటులో ఉండనున్నాయి. ఆ సమయంలో 144వ సెక్షన్ అమలులో ఉండనుంది. ఈ ఆంక్షలను రెండు వారాల పాటు అమలు చేయనున్నారు. ఏపీలో ఇప్పటికే రాత్రి పూట కర్ఫ్యూ అమలులో ఉన్న విషయం తెలిసిందే.

## మాజీ ఎంపీ సబ్బం హరి కన్నుమూత

విశాఖపట్నం, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:మాజీ ఎంపీ సబ్బం హరి కన్నుమూశారు. 15 రోజులుగా కరోనాతో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఈ నెల 15న ఆయన కరోనా బారిన పడ్డారు. మూడో రోజులపాటు సబ్బం హరి హోమ్ క్వారంటైన్‌లో ఉన్నారు. అనంతరం వైద్యుల సలహామేరకు ఆయన విశాఖలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. కరోనాతో పాటుగా ఆయనకు పలు ఇన్ఫెక్షన్లు సోకడంతో పరిస్థితి విషమించింది. వెంటిలేటర్‌పై చికిత్స పొందుతూ మరణించినట్టు వైద్యులు పేర్కొన్నారు.



# ఏమార్చడం ఎల్లకాలం పనిచేయదు మోడీ సార్!!

న్యూఢిల్లీ, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:'ఏమార్చడం.. అనేది ప్రధాని నరేంద్ర మోడీకి రాజకీయాల్లో వెన్నతో పెట్టిన విద్య అంటారు.. ఆయన గురించి బాగా తెలిసిన వారు! చేసింది తక్కువే అయినా.. చెప్పుకోవడంలో దిట్టగా ఆయన పేరు తెచ్చుకున్నారు. మాటల మంత్రదండంతో ప్రజలను తన గాటన కట్టేసుకునేందుకు మోడీ ప్రయత్నించని అంశం లేదు రాజకీయాల్లో! అయితే.. అది కొన్నాళ్లు దేశంలో వర్కవుట్ అయినా.. ఇప్పుడు మాత్రం ఫలించలేదు. తాజాగా వచ్చిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను చూస్తే.. బీజేపీకి భారీ ఎత్తున ఎదురు దెబ్బ తగిలింది. చిన్న రాష్ట్రం అసోం కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరిలో అధికారం దక్కించుకున్నా.. అక్కడకూడా భారీ మెజారిటీ అయితే.. దక్కించుకోలేదు. ఏదో గెలిచాం అంటే.. గెలిచాం.. అన్నట్టుగా అక్కడ నెగ్గుకొచ్చింది. ఇక ప్రధాన రాష్ట్రాలు పెద్ద రాష్ట్రాలు అయిన పశ్చిమ బెంగాల్ తమిళనాడు కేరళల్లో బీజేపీ ఊహించిన దానికి అక్కడ వచ్చి రిజల్ట్కు మధ్య చాలా వ్యత్యాసం కనిపించింది. నిజానికి బెంగాల్ ఎన్నికలను ప్రధాని నరేంద్ర మోడీ హోం మంత్రి షాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. బెంగాల్ పీఠం నుంచి మమతను దింపేయడం ఖాయమని ప్రకటించారు. అదేసమయంలో బీజేపీ జెండా ఎగురుతుందని.. బెంగాల్ ప్రజల జాతకం మారుస్తామని స్వయంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. భారీ బహిరంగ సభల్లోనూ ఇదే కామెంట్ చేశారు. అయితే.. ఇక్కడ పుంజుకున్నా.. అధికారంలోకి మాత్రం రాలేక పోయారు. అదేసమయంలో మమత హవాకు అడ్డుకట్ట వేయలేకపోయారు. ఇక మోడీని మోసే బీజేపీ అనుకూల మీడియా.. ఆ పార్టీ సోషల్ మీడియాలు కూడా ప్రజలను ఏమార్చేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేశాయనే చెప్పాలి. ఈ క్రమంలోనే ఇంకేముంది.. బెంగాల్లో బీజేపీ పాగా వేయనుందని.. ఇక్కడ సంచలన విజయం సాధించడం ఖాయమని పెద్ద ఎత్తున ప్రచారం చేశాయి. అంతేకాదు.. ఎక్కడా ఏ రాష్ట్రంలో లేని విధంగా కోల్కతాలో వందల సంఖ్యలో పార్టీ కార్యాలయాలను ఏర్పాటు చేసి అక్కడే తిష్టవేసిన షా.. మమతా బెనర్జీ కూటమిని చిన్నాభిన్నం చేసేందుకు ప్రయత్నించారు. 30 మంది కీలక నేతలను పార్టీలోకి తీసుకున్నారు. ఎమ్మెల్యేలను మంత్రులను సైతం లాగేశారు. వీరితోనూ ఇక బీజేపీ మాత్రమే బెంగాల్ ప్రజలకు దిక్కని మమత పని అయిపోయిందని ప్రచారం చేయించారు. తీరా ఇంత చేసినా.. క్షేత్రస్థాయిలో మాత్రం మమత కోటను కమలం ఏమీ చేయలేక పోయిందనే సత్యం స్పష్టమైంది. మరోవైపు ఈ ఎన్నికల ప్రచారం వ్యూహాలు.. వంటి వాటిలో పూర్తిగా మునిగిపోయిన మోడీ సర్కారు.. భయంకరంగా ఉప్పెన మాదిరిగా దూసుకువచ్చిన కరోనా సెకండ్ వేవ్ విషయంలో తీవ్రంగా విఫలమైంది. మరోవైపు మూడో వేవ్ ముంచుకువస్తోందని నిపుణులు హెచ్చరిస్తున్నా.. కేంద్రం ఇప్పటి వరకు ఎలాంటి యుద్ధ సన్నద్ధతా ప్రకటించకపోవడం గమనార్హం. టీకాల లభ్యత నిల్వలు అడుగంటాయి. ఇప్పటికే ఉత్పత్తి చేసిన టీకాలను ఇతర దేశాలకు మోడీ ఉదారంగా సమర్పించేసి.. అంతర్జాతీయ మీడియాలో సానుభూతి పొందే ప్రయత్నం చేయడం కూడా శాపంగా మారిపోయింది. ఇక్క టీకానే కాదు.. ప్రాణాలను నిలబెట్టే ఔషధాలు కూడా ప్రస్తుతం దేశంలో అడుగంటాయి. వీటిలో రెమ్డెసివర్ ఆక్సిజన్ సిలిండర్లు.. లేక అనేక మంది కరోనా బాధితులు పిట్టల్లా రాలిపోతున్నారు. ప్రతి రోజూ వీరి సంఖ్య పెరుగుతూనే ఉంది. అయినా..కూడా ఏ మాత్రం చీమకుట్టినట్టు అటు మోడీ కానీ ఇటు షా కానీ వ్యవహరించలేక పోతున్నారు. దీనికి కారణం.. అనుకూల మీడియాలో జరుగుతున్న సానుకూల ప్రచారమే. అయితే.. క్షేత్రస్థాయిలో మాత్రం ప్రజలు వీటిని గమనిస్తున్నందునే.. ఐదు రాష్ట్రాల్లో బీజేపీకి తీవ్రమైన ఎదురు దెబ్బ ఎదురైందని అంటున్నారు పరిశీలకులు. మరి ఇప్పటికైనా.. ఏమార్చడం అనేది కొన్నాళ్లే పనిచేస్తుందని.. వాస్తవాలు.. ఒక్కసారి బయటకు వస్తే.. ప్రజలు విశ్వసిస్తే.. ఇక కూసాలు కదిలిపోవడం ఖాయమని అంటున్నారు పరిశీలకులు.





## వారి భరతం పడతాను:మమతా బెనర్జీ

కోల్‌కతా,మే 03, ప్రజాపాలన ప్రతినిధి: ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బెంగాల్‌లో జరుగుతున్న హింసాకాండపై ముఖ్యమంత్రి మమతా బెనర్జీ స్పందించారు. పాత అల్లర్లకు సంబంధించిన ఫొటోలను బీజేపీ వర్గం పోస్ట్ చేస్తోందని, అది వారికి అలవాటేనని మమత మండిపడ్డారు. తమకు హింస అంటే ఏమాత్రం ఇష్టముండదని స్పష్టం చేశారు. ఇలాంటి పనులను బీజేపీ ఎందుకు చేస్తోందో తమకు అర్థం కావడం లేదన్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సోమవారం మీడియాతో మాట్లాడారు. ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలని పిలుపునిచ్చారు."ఎన్నికల దృష్ట్యా వాతావరణం వేడెక్కింది. బీజేపీతో పాటు కేంద్ర భద్రతా బలగాలు అనేక దుశ్చర్యలకు పాల్పడిన విషయం మనకు తెలిసిందే. అయినా సరే... హింస అన్న గోదాలోకి దిగకండి. రాష్ట్రంలో శాంతిని కాపాడండి. మీకేమైనా ఫిర్యాదులుంటే పోలీసుల దృష్టికి తీసుకెళ్లండి. కొందరు బీజేపీ కోసం పనిచేశారు. వారి భరతం తర్వాత పడతా" (మిగతా 2లో..)

## మూగవోయిన డప్పు


### కరోనా కాటుకు బహుజన కళాకారుడు మృతి



హైదరాబాద్, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:అంబేద్కర్‌ని నమ్ముకొండి, అమ్మకండి అంటూ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని పాటల రూపంలో పాడి బహుజనుల గొంతుకగా నిలిచిన తాతాజీ కరోనా తో బాధపడుతూ మరణించాడు. బహుజన మిత్రుడుగా, డప్పు కళాకారుడిగా, బహుజన గాయకుడిగా, పూలె అంబేద్కరిస్ట్‌గా, అంబేద్కర్ టీవి జర్నలిస్ట్ గా పలురకాలుగా సుపరిచితుడైన తాతాజీ ఇకలేరన్న వార్త చాలా మంది బహుజన వాదులను కంటతడి పెట్టించింది. గత 4,5 రోజులనుండి కరోనా తో బాధపడుతున్న తాతాజీ కేజీహెచ్ రాజేంద్రప్రసాద్ వార్డ్ నుండి రాత్రి సి ఎస్ ఆర్ బ్లాక్ కి షిఫ్ట్ చేశారని ఇంతలోనే విషాద వార్త వినాల్సి వచ్చిందని బహుజన నాయకులు తెలిపారు. గల్లీ నుండి ఢిల్లీ వరకు డప్పు భుజాన్నేసుకొని జనాన్ని చైతన్య పరచిన అసలు సిసలు అంబేద్కరిస్టు మన తాతాజీ. కేజీహెచ్ లో ఏంతో మందిని చేర్చి కాపాడిన తాతాజీ అదే కేజీహెచ్ లో మరణించడం బాధాకరం. ఓ బహుజన ధీర నీకిదే మనస్ఫూర్తి శ్రద్ధాంజలి.

## ఏపీలో అత్యంత ప్రమాదకర కరోనా వైరస్ వ్యాపించింది: చంద్రబాబు

అమరావతి,మే 03, ప్రజాపాలన ప్రతినిధి: పార్టీ ముఖ్య నేతలతో నేడు టీడీపీ అధినేత చంద్రబాబు సమావేశమయ్యారు. అత్యంత ప్రమాదకర కరోనా వైరస్ ఎన్ 440కె ఏపీలో వ్యాపించిందన్నారు. తొలిసారిగా దీనిని సీసీఎంబీ శాస్త్రవేత్తలు కర్నూలులో గుర్తించారన్నారు. ఇతర వైరస్‌ల కన్నా 10 రెట్లు ప్రభావం ఎక్కువ చూపుతుందని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా లాక్‌డౌన్‌కు చర్యలు చేపట్టాలని తెలుగుదేశం డిమాండ్ చేసింది. ఇప్పటికే 14 రోజుల పాటు ఒరిస్సా లాక్‌డౌన్‌ను ప్రకటించిందని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యాక్సినేషన్ కోసం పలు రాష్ట్రాలు పెద్ద ఎత్తున ఆర్డర్లు పెట్టాయన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మాత్రం ఏమీ పట్టనట్టు వ్యవహరిస్తోందన్నారు. రంగుల కోసం రూ.3000 కోట్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేసిందన్నారు. గోరంతల్ని కొండంతలుగా చేసి ప్రచారం నిర్వహిస్తోందన్నారు. గత ప్రభుత్వంపై నిందలు వేయడానికి సాక్షిలో ఫుల్ పేజీ యాడ్స్ కోసం వందలకోట్లు దుబారా చేసిందన్నారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. వైద్య సిబ్బంది కొరతను తీర్చడానికి నియామకాలు చేపట్టాలన్నారు. బెడ్లు-ఆక్సిజన్ సరఫరా పెంచాలని చంద్రబాబు డిమాండ్ చేశారు.



దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం

SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS

స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.

సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును

| మీ డిపాజిట్ | పై లభించే వడ్డీ |
| --- | --- |
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55,000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మెన్
ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134
రండీ...! త్వర పడండీ...!

# కష్ట సమయంలో సేవ చేసిన వారిని ఎప్పటికీ మరిచిపోను:సామినేనిఉదయభాను



జగ్గయ్యపేట, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ. సామి నే ని.ఉదయభాను కరోనా పాజిటివ్ వచ్చిన తరుణంలో వారికి సేవలు అందించిన ఇంట్లో పని వారిని సన్మా నించిన ప్రభుత్వ విప్ శ్రీ.సామినేని.ఉదయభాను మరియు వారి సతీమణి శ్రీమతి సామినేని విమలభాను ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాకు రెండు సార్లు కరోనా పాజిటివ్ వచ్చినప్పుడు ఎంతో శ్రద్ధగా నాకు సేవలను అందించిన దాసు మరియు చారికి ఎంతో రుణపడి ఉన్నాను అని,చాలా మంది కరోనా అనగానే భయపడుతున్నారు అని కానీ వారు భౌతిక దూరాన్ని పాటిస్తూ ఎటువంటి భయం లేకుండా నిర్భయంగా నాకు సేవలు చేసారని వారు నిస్వార్థంగా అందించిన సేవలకు ఏమి చేసినా తక్కువే అని, వా రికి కృతజ్ఞతలు చెలియచేయడం నా భాధ్యతని, భౌ తిక దూరాన్ని పాటిస్తూ కరోనా వచ్చిన వారికి ఎటు వంటి సహాయం చేయాలన్న చేయవచ్చు అని తప్ప కుండా అందరూచేయాలని సూచించారు, విమలభాను మాట్లాడుతూ కరోనా అంటే హడలిపోతున్న ఈ తరుణంలో సర్ కి కరోనా పాజిటివ్ వచ్చిన మొదటి సారి, రెండో సారి ఎంతో జాగ్రత్తగా సేవలు అందించిన దాసు కి,చారికి కృతజ్ఞతలు అని, వారు జీతం ఇస్తున్నారు పనిచేస్తున్నామనే భావన లేకుండా ఇంట్లో మనుషుల మాదిరిగా మాకోసం ఈ పదిహేను రోజులు పాటు పనిచేసారు అని, సర్ కి సమయానికి అన్ని అందించి కంటికి రెప్పలా కాపాడారు అని వారి రుణం తీర్చుకో లేము అని, సామినేని ఉదయభానుకి రెండు సార్లు కరోనా పాజిటివ్ వచ్చినప్పుడు సేవలు అందించారు అని వారికి సన్మానం చేయడం మాకు నిజంగా గ ర్వంగా ఉందని, ఆపద సమయంలో అండగా ఉన్న వీరిని ఎప్పటికీ మరచిపోము అని అలాగే కొందరు ఎంతో ఆప్యాయంగా నటిస్తారు కానీ అవసరం వచ్చి నప్పుడు సెల్ ఫోన్ కూడా లిఫ్ట్ చేయరు, మా సొంత డ్రైవర్లకు కూడా కరోనా పాజిటివ్ రావడం వల్ల వా ళ్ళు హోమ్ ఐసోలేషన్ ఉన్న సమయంలో వేము వి జయవాడ నుంచి రావాలని ఫోన్ చేసిన వెంటనే ఎటువంటి భయం లేకుండా కారు తీసుకుని వచ్చిన డ్రైవర్ల వెంకట్ మరియు శివకు కృతజ్ఞతలు అని ఈ కరోనా సమయంలో ఎప్పుడు ఎవ్వరికి ఏ అవసరం వస్తుందో తెలియదు అందుకే సాధ్యమైనంత వరకు సహాయం చేయడానికి అందరూ ముందుకు రావాల ని, ఉదయభాను కరోనా పాజిటివ్ వచ్చి విజయవా డలో ఉన్నప్పటికీ ఎవ్వరైనా ఇబ్బంది ఉందని ఫోన్ చేయగానే వెంటనే స్పందించి వారికి ఆస్పత్రిలో బెడ్స్ ఇప్పించడం,ఎవ్వరికైనా బ్లడ్ కావాలని అన్న వారికి ఇప్పించడం వంటి సేవ కార్యక్రమాలు చేసేవారు అని అటువంటి ఆయనకు సేవలు చేసిన వీళ్ళు నిజంగా నా దృష్టిలో హీరోలు అని, కరోనా వైరస్ మాత్రవే త గు జాగ్రత్తలు తీసుకుంటే ఆ మహ్మారిని జయించవచ్చు అటువంటి వైరస్ కి భయపడి తోటి వారికి స హాయం చేయకపోతే ఎలా అని, ఈ కష్ట సమయంలో ఆపదలో ఉన్న వారికి అండగా ఉండాలని, కరోనా మహ్మారిని తరిమేసేట్లుగా అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని వోఖానికి మాస్కు, శానిటైజర్, భౌ తిక దూరాన్ని పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండా లని ఆకాంక్షించారు.

## ప్రజలు ఆందోళనకు గురి కావద్దు... అధికారులు ప్రజల కోసం పనిచేయాలి

### నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



నరసరావుపేట, మే 03, ప్రజాపాలన ప్రతినిధి: ప్రజలు ఆందోళన కు గురికావద్దని ధైర్యంగా ఉండి కరోనా ని జయించాలని అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అధికారులు ఈ కష్టకాలంలో ప్రజల కోసం పని చేయాలని అన్నారు. వైయస్సార్ వైద్యశాలలో 70 పడకల ఆక్సిజన్ ఉన్న బెడ్స్ ను రెడీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఆందోళనకు గురి కావద్దని ఆక్సిజన్ అవసరం ఉన్నవాళ్లే హాస్పిటల్ కి వెళ్లి వైద్యం చేయించుకోవాలని సూచించారు .మిగిలిన వారి ఇంటి వద్దనే ఉండి వైద్యుల సలహా మేరకు వైద్య సేవలు అందుకోవాలని తెలిపారు. మంగళవారం టి ట్కో గృహాలలో లో 200 పడకల కోవిడ్ సెంటర్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నరసరావుపేట సుమారు 1500 నుండి 2000 మంది వైద్య సేవలు పొందుతున్నా రని అన్నారు. 104 సేవలు ఉపయోగించుకోవాలని నరసరావుపేట లో కూడా ఆర్ డి ఓ ఆఫీస్ లో కాల్ సెంటర్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ కాల్ సెంటర్ ను ఉపయోగించుకోవచ్చని తెలిపారు .నరసరావుపేటలో ఇప్పటికే 22 ప్రవేటు వైద్యశాలలో, కోవిడ్ వైద్యానికి పర్మిషన్ ఇచ్చామని, రెండు ప్రభుత్వ వైద్యశాలలో ప్రజలకు కోవిడ్ వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు .ప్రైవేటు డాక్టర్లతో సమావేశం నిర్వహిస్తున్నామని ఈ సమావేశంలో సబ్ కలెక్టర్, డీఎస్పీ పాల్గొంటారని తెలిపారు,, ప్రజలందరూ అవసరం ఉంటేనే రోడ్లపైకి రావాలని రోడ్డు పైకి వచ్చే ప్రతి వ్యక్తి రెండు మార్కులు ఉపయోగించుకోవాలని కోరారు. బుధవారం నుండి ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు వ్యాపార సంస్థలను తీసుకోవచ్చని తదుపరి మూసివేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముందు జాగ్రత్త చర్యగా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గ్రామాలలో 6 గంటల నుండి 8 గంటల వరకు వ్యాపార సంస్థలు తీసుకోవాలని తరువాత వ్యాపార సంస్థలన్నీ మూసివేయాలని తెలిపారు .గ్రామాలలో అవగాహన లేక ప్రజల ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు .ప్రజలు ఈ నెలలో జాగ్రత్తగా ఉండాలని ప్రజలందరూ మాస్కులు ధరించి భౌతిక దూరం పాటిస్తూ శానిటైజర్ ను ఉ యోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి ,మునిసిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

## వివాహిత ఆత్మహత్య



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: నా చావుకి బంధువుల వేధింపులే కారణమంటూ పొన్నూరు పట్టణానికి చెందిన వివాహిత లక్ష్మీతిరుపతమ్మ (32) సెల్ఫీ వీడియో తీసుకొని నిద్రమాత్రలు మింగి ఆత్మహత్య చేసుకుంది. వారిని కఠినంగా శిక్షించాలని ఆ వీడియోలో పేర్కొంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పొన్నూరు పట్టణంలోని 17వ వార్డుకు చెందిన లక్ష్మీతిరుపతమ్మ బంధువుల వేధింపులు తాళలేక ఈ నెల 1వ తేదీన నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యయత్నం చేసింది. పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందింది. లక్ష్మీ తిరుపతమ్మను ఆమె బంధువులు డబ్బులు ఇవ్వమని బ్లాక్ మెయిల్ చేసి వేధించారని ఆమె భర్త శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు అర్బన్ సిఐ శరత్ బాబు తెలిపారు.

## నీట్ పీజీ పరీక్ష నాలుగు నెలలు వాయిదా వేయండి : పీఎంవో సూచన



న్యూఢిల్లీ : నీట్-పీజీ పరీక్షను కనీసం 4 నెలల పాటు వాయిదా వేయాలని ప్రధాని కార్యాలయం సూచించింది . అలాగే ఎంబీబీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థులను కోవిడ్ సేవలకు వినియోగించుకోవాలని కూడా అధికారులు నిర్ణయించారు. సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో బీఎస్సీ నర్సింగ్ విద్యార్థులను పూర్తి సమయం నర్సింగ్ విధుల్లోకి తీసుకోవాలని కూడా నిర్ణయించుకున్నారు. వీటితో పాటు కోవిడ్ డ్యూటీ 100 రోజులు పూర్తి చేసుకున్న వైద్య ఉద్యోగులకు రాబోయే ప్రభుత్వ ఉద్యోగ నియామకంలో ప్రాధాన్యతను ఇవ్వనున్నట్లు పీఎంవో అధికారులు పేర్కొన్నారు.దేశంలో వైద్య సిబ్బంది సంఖ్యను పెంచాలని నిర్ణయించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పరిశీలించిన శాసనస భ్యులు మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:చందర్లపాడు మరియు లింగలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలనుప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులనుశాసనస భ్యులు డాక్టర్ మొండితోక జగన్ మో హన్ రావుపరామర్శించారు. అనంతరంకోవిడ్ పరీక్షలు చేయుచున్న డాక్టర్స్ కి మరియు సిబ్బందికి పి పి కిట్స్ అందుబాటులో ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నారుకోవిడ్ వ్యాక్షినేషన్ ప్రక్రియను దగ్గర ఉండి గమనించి తగు జాగ్రత్తలు పాటించాలి అని డాక్టర్స్ కి తెలియజేశారు. కోవిడ్ పరీక్షలు చేపించు కోవడానికి వచ్చిన వారికి తగు జాగ్రత్తలు తెలియజేశారుగ్రామాల్లో ఉన్న ఏ ఎన్ఎం మరియు ఆశ కార్యకర్తలు గ్రామస్తులకు సరైన అవగాహన కల్పించాలని కోరారుఅదే విధంగా ముం దస్తు చర్యల్లో భాగంగా గ్రామ గ్రామాన అన్ని ప్రధాన వీధుల్లో సోడియం హైపో క్లోరైడ్ ద్రావణాన్ని స్ప్రే చే యిస్తున్నారు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందిని గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వారిని ఎప్ప టికప్పుడు అప్రమత్తం చేస్తూ తగు జాగ్రత్తలు తీసు కుంటున్నారుప్రజలంతా అప్రమత్తతతో ఉండాలని మాస్కులు ధరించి సామాజిక దూరం పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## దండమూడి సర్పంచ్ మృతి




పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పొన్నూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మరియు దండమూడి గ్రామ సర్పంచ్ భవనం శ్రీనివాసరెడ్డి(54) ఆదివారం రాత్రి మృతి చెందారు.పొన్నూరు లో జరిగిన ఒక రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలైన ఆయన రెండు నెలలు ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. పొన్నూరు రూరల్, పట్టణ వై ఎస్ ఆర్ సి పి శ్రేణులు, అభిమానులు అందరూ దండమూడి తమ స్వగృహం నందు శ్రీనివాస రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అంతిమ మజిలీ యాత్రలి లో పాల్గొని బరువెక్కిన హృదయంతో తమ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని కోరుకుంటూ అంతిమ వీడ్కోలు తెలిపారు.స్థానిక శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య దండమూడి గ్రామంలో సోమవారం జరిగిన శ్రీనివాస్ రెడ్డి అంతిమ యాత్ర లో పాల్గొన్నారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేసారు.శ్రీనివాస్ రెడ్డి మృతి తో తమ పార్టీ ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందన్నారు.

## వారి భరతం పడతాను:మమతా బెనర్జీ

(మొదటి పేజీ తరువాయి)

అని మమత తీవ్రంగా హెచ్చరించారు. తాను కేవలం స్ట్రీట్ ఫైటర్‌ను మాత్రమేనని, బీజేపీకి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం సలపడానికి ఉద్యుక్తుల్ని చేస్తానని, ఒక్కరూ ఏదీ చేయలేరని వ్యాఖ్యానించారు. 2024 ఎన్నికల నిమిత్తమై అందరమూ కలిసి పోరాటం చేద్దామని, కానీ మొదట కోవిడ్‌పై పోరాటం చేద్దామని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా కరోనా వ్యాక్సినేషన్ నిమిత్తమై 30,000 కోట్లను కేటాయించాలని కేంద్రాన్ని ఆమె కోరారు. కొన్ని రాష్ట్రాలకు మాత్రమే కేంద్రం ఆక్సిజన్‌ను పంపిస్తోందని మమత ఆరోపించారు.

## సబ్బం హరి మృతి పట్ల సంతాపం



సత్తనపల్లి, మే 03, ప్రజాపాలన ప్రతినిధి: విశాఖ మాజీ మేయర్.. అనకాపల్లి మాజీ యం.పి సబ్బం హరి గారి మరణం తెలుగుదేశం పార్టీకి విశాఖ ప్రాంతానికి తీరనిలోటని సబ్బం హరి గారు లేని లోటు తీర్చలేనిది భగవంతుడు వారి పవిత్ర ఆత్మ కు శాంతి కలిగించాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూ డాక్టర్ కోడెల గారి కార్యాలయంలో సంతాపాన్ని వ్యక్తం చేసిన పార్టీ నాయకులు సత్తెనపల్లి. రాజుపాలెం మార్కెట్ యార్డుల చైర్మన్లు సయ్యద్ పెద కరిముల్లా. పూజల వెంకట కోటయ్య. పట్టణ పార్టీ కార్యదర్శి షేక్ మస్తాన్ వలి. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఆతుకూరి నాగేశ్వరరావు. ప్రభుత్వ ఆసుపత్రి ఏరియా కమిటీ చైర్మన్ కంబాల వెంకటేశ్వరరావు. నాయకులు యర్రా వెంకటేశ్వరరావు. కొల్లి మల్లేశ్వరరావు. గుర్రం వెంకటేశ్వరరావు. బండారు నాగరాజు. పోతుగంటి నరసింహారావు తదితరులు ఉన్నారు.

## మార్గదర్శి బద్రి నారాయణ చిత్రపటానికి కన్నీటి నివాళులు-చారుగుండ్ల కొండ



జగ్గయ్యపేటమే3(ప్రజాపాలన)ప్రపంచ ఆర్యవైశ్య మ హాసభ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆంధ్ర రాష్ట్రం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ మరియు బంగారం షాపుల వైస్ ప్రెసిడెంట్ జగ్గయ్య పేట మున్సిపల్ మాజీ కౌన్సిలర్ చారు గుండ్ల వెంకట లక్ష్మి నారాయణ మన జగ్గయ్యపేట ఆర్యవైశ్య రత్న, ఆర్యవైశ్యుల ముద్దుబిడ్డ పెనుగొండ బద్రి నారాయణ గారు అకాల మరణాలకు చింతిస్తూ వారి చిత్రపట ము నకు పూలమాలలు వేసి "ఘన నివాళి అర్పించి రెండు నిమిషములు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్య క్రమం లో నోముల శివ, అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన భువనేశ్వరి పశు పతి ఈశ్వర్ ఆలయం నిర్మాణ పనులు



ఒంగోలు కల్చర్ మే 3 (ప్రజా పాలన) శ్రీ ప్లవ నామ సంవత్సరం చైత్రమాసం కృష్ణ పక్షం సప్తమి సోమవారం ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఆధ్వర్యములో, రంగారాయుడు చెరువు దగ్గర కుర్తాళం పీఠాధిపతి వారి ఆధ్వర్యంలో ఉన్న, భువనేశ్వరి సమేత పశుపతిస్వరాలయం పునర్ నిర్మాణం కొరకు, ఈ రోజు శివాలయం లో రాతి కట్టుబడుకు, ఆలయ అర్చకులు గూడా సాయిరాం, రాము శర్మ, పూజాది కార్యక్రమాలు వేదమంత్రోచ్చారణ ద్వారా, ఘనంగా నిర్వహించారు. సమితి అధ్యక్షులు సి వి ఎల్ సుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు మహంకాళి శేషయ్య, కార్యదర్శి రంగనాథ ప్రసాద్ సహాయ కార్యదర్శి భీమ శంకర శాస్త్రి, కోశాధికారి, మునిపల్లె వెంకట సుబ్రమణ్యం శర్మ. కార్యవర్గ సభ్యులు, మద్దులూరి హరి ప్రేమ్ నాథ్, శనగ వరపు శివకుమార్,వ్యామజాల ప్రసన్న కుమార్ శర్మ, మైనంపాటి సాయి కుమార్, ముఖ్యఅతిథిగా చీమలమర్రి వెంకట సుబ్బారావు, పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి వారి ఆధ్వర్యంలో జరిగింది.

## కరోనా పట్ల ఆందోళన అవసరం లేదు:కలెక్టర్

పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిధి: కరోనా పాజిటివ్ నిర్ధారణ అయినవారిలో 90 శాతం మంది హోమ్ ఐసోలేషన్లోనే కోలుకుంటున్నారని, కొంతమందికే ఆసుపత్రిలో చికిత్స అవసరమని, ఎవరూ భయాందోళనలు చెందనవసరం లేదని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని కోవిడ్ సెంటరును కలెక్టర్ వివేక్ యాదవ్ సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. కోవిడ్ పేషెంట్లకు అందుతున్న సేవలను వైద్యులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సబ్ కలెక్టర్ మయూర్ అశోక్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.





## నాలుగు కోట్ల 36 లక్షలతో తార్ రోడ్డుకు శంకుస్థాపన

బెల్లంకొండ: మే 03, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని చంద్రాజుపాలెం గ్రామం నుండి వన్నాయపాలెం కోసూరు మండలం హసనాబాద్ గ్రామం వరుకు నాలుగు కోట్ల 36 లక్షలతో తారు రోడ్డు నిర్మాణం కొరకు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరి శంకర్రావు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు కంచేటి సాయిబాబు బెల్లంకొండ మాజీ ఎంపీపీ పద్మా వెంకటేశ్వర్ రెడ్డి బెల్లంకొండ వైకాపా కన్వీనర్ చింతా రెడ్డి సాయి రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ మర్రి ప్రసాద్ రెడ్డి బెల్లంకొండ మండల జడ్పిటిసి అభ్యర్థి గాదె వెంకటరెడ్డి బెల్లంకొండ ఎంపీటీసీ అహ్మద్ భాషా బద్దూరి చంద్రారెడ్డి బద్దూరి శేషిరెడ్డి బెల్లంకొండ మండలం మాజీ కో-ఆప్షన్ నెంబర్ సిరిపురం మేస్త్రి వివిధ గ్రామాల సర్పంచ్ లు వార్డు మెంబర్లు నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

# ఉత్తమ వాలంటీర్లకు సర్కారు సత్కారం

### ఐదుగురికి సేవ రత్న బహుమతులు

బెల్లంకొండ, మే 03, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని నాలుగు సచివాలయాల గాను ఐదుగురికి సేవ రత్న బహుమతులను క్రోసూరు యార్డు నందు పెదకూరపాడు శాసనసభ్యులు నంబూరి శంకర్ రావు చేతులమీదుగా అందించడం జరిగిందని బెల్లంకొండ ఎంపీడీవో డీజే నాయక్ తెలిపారు ఈ కార్యక్రమానికి కి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు నంబూరి శంకర్ రావు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్క లబ్ధిదారుడు అందుతున్నాయని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించేందుకు వాలంటరీ వ్యవస్థ ఎంతో కృషి చేస్తుందన్నారు రాష్ట్ర ప్రభుత్వం వాలంటీర్లను గుర్తించి వారికి పురస్కారాలు అందజేస్తుందని అదే విధముగా బెల్లంకొండ మండలానికి ఐదు పురస్కారాలు రావడం సంతోషించదగ్గ విషయంఅని తెలిపారు శాలువాలతో సన్మానించారు ఉత్తమ సేవ రత్న బహుమతి తో పాటు సర్టిఫికెట్లు అందజేశారు బెల్లంకొండ ఎంపిడిఓ మాట్లాడుతూ కరోనాను ఎదుర్కొనడంలో వాలంటీర్లు అందజేసిన సేవా కార్యక్రమాల వల్ల గ్రామాలలో కరోనా కేసులు ఎక్కువగా అవ్వకుండా దోహద పడ్డాయి వారన్నారు కరుణ కేసులను త్వరితగతిన గుర్తించి వారిని మెరుగైన సేవలను వాలంటీర్లు అందించారన్నారు లిబహుమతులు పొందిన వారులి

1. బెల్లంకొండ: షేక్ జైను
2. కంది పాడు: డి వెంకటరమణ
3. కంది పాడు: కె వెంకట గోపాల్ రెడ్డి
4. నాగిరెడ్డి పాలెం: పగడాల వెంకటేష్
5. చంద్రజు పాలెం: తాళ్లూరి మమత

వాలంటీర్ ను అభినందించిన బెల్లంకొండ :ఎంపీటీసీ అహ్మద్ భాషా



బెల్లంకొండ గ్రామానికి చెందిన షేక్ జైనుకీ సేవ రత్న అవార్డు రావటం అభినందనీయకమని వారు తెలిపారు గత సంవత్సరం. కరోనాను ఎదుర్కొనడంలో వాలంటీర్లు అందించిన సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారికి సేవా మిత్ర సేవ రత్న సేవ వజ్ర అను బహుమతులను ప్రకటించటం శుభపరిణామమని వారు పేర్కొన్నారు షేక్ జైను ఇలాంటి బహుమతులు ఎన్నో మరెన్నో గెలుపొంది బెల్లంకొండ సచివాలయానికి మంచి పేరు తేవాలని వారు ఆకాంక్షించారు.

# 48 మందికి కరోనా పరీక్షలు

బెల్లంకొండ: (ప్రజా పాలన) మండలంలోని చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు నలభై ఎనిమిది మందికి ఆర్ టి పి సి ఆర్ వైద్య పరీక్షలు చేయడం జరిగిందని చంద్రాజుపాలెం పి హెచ్ సి ఇంచార్జ్ వైద్యధి కారిణి బాల అంకమ్మ బాయి తెలిపారు దీని సంబంధించిన రిపోర్ట్ లు రావడానికి మూడు రోజులు పడుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో విస్తరణాధికారి శిఖా శాంసన్ సూపర్వైజర్ భాషా శ్రీనివాసరావు ఏఎన్ఎంలు ఆశ వర్కర్స్ పాల్గొన్నారు



# నీటి సమస్యను తీర్చండి మహాప్రభు:టిడిపి నాయకురాలు ధస్తగిరమ్మ





గోనెగండ్ల మే 03, ప్రజాపాలన ప్రతినిధి:తినడానికి తిండి లేక పోయిన గొంతును తడుపుకోవడానికి నీరు కావాలి. అలాంటి నీటి కోసం రోజురోజుకు నీటి కష్టాలు ఎక్కువ అవుతూనే ఉన్నప్పటికి ఆ కష్టాలు ఎప్పటికి తీరుతాయోఅని గ్రామ ప్రజలు ఎదురుచూస్తున్న సంఘటనలు పెద్దమర్రివీడు గ్రామంలో చోటు చేసుకుంటు న్నా యని గ్రామ టిడిపి నాయకురాలు పింజరి ధస్తగిరమ్మ అదికారులపై మండిపడ్డారు. తెలుగుధేశం పార్టీ గ్రామ అద్యక్షుడు మల్లేష్ అద్వర్యంలో జరిగిన సమావేశంలో పింజరి దస్తగిరమ్మ మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు నీటి కష్టాలే కనబడుతున్నా,ఎక్కడ చూసిన ఏదో పొలంలో ప్రజలు ఎక్కడి నుండో నీటిని తెచ్చుకుం టున్న దృశ్యాలు కనిపిస్తున్నా,నీటి కోసం కిలోమీటర్ల పొడవునా ఉన్న పంట పొలాలలోని బోరుబావుల వద్ద నుండి నీటిని కాలినడకన తెచ్చుకుంటున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నా ఈ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ప్రవర్తించడం దారణమన్నారు. అలాగే సైకిల్,ద్విచక్రం,ఎడ్లబండి, ట్రాక్టర్లపై కూడా గ్రామశివారులో గల పంట పొలాల నుండి నీటిని తెచ్చుకుంటూ గొంతులను తడుపుకునే పరిస్థితులు నెలకొంటున్నా, అధికారుల నిర్లక్షనికి ప్రజలు మాత్రం త్రాగు నీటి కోసం నిత్యం కష్టాలు పడుతున్నారు.

## ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు

# చొరవతో కోవిడ్ చికిత్స కు వైద్య సిబ్బంది నియామకం

**వినుకొండ ప్రభుత్వా సుపత్రిలో కొత్తగా సిబ్బంది ఏర్పాటు సత్వరమే స్పందించిన జిల్లా యంత్రాంగానికి అభినందనలు తెలిపిన ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలులి**

వినుకొండ, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:నరసరావుపేట పార్లమెంట్ పరిధిలో కరోనా బాధితులకు మెరుగైన వైద్యం అందేందుకు ఆయా ఆస్పత్రుల్లో సిబ్బంది, సౌకర్యాలు కల్పన జరిగేలా ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు కృషి చేస్తున్నారు. ఆయా ఆస్పత్రులను పర్యవేక్షిస్తూ .. మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ పరిధిలోని ప్రభుత్వా సుపత్రుల్లో సిబ్బంది నియామకం జరిగేలా చొరవ చూపుతున్నారు. ఎంపీ గారి చొరవతో వినుకొండ ప్రభుత్వా సుపత్రిలో కొత్తగా సిబ్బంది నియామకం జరిగింది.

మెడికల్ ఆఫీసర్ లు - ఇద్దరు
లాబ్ టెక్నీషియన్స్ - ముగ్గురు
డేటా ఎంట్రీ ఆపరేటర్ - ముగ్గురు
ఎమ్ఎన్ఓ - ముగ్గురు
స్టాఫ్ నర్స్ - ఆరుగురు
కేటాయించటం జరిగింది.

(సోమవారం నాడు స్టాఫ్ నర్స్ లు ముగ్గురు, లాబ్ టెక్నీషియన్స్ - ముగ్గురు, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఒక్కరు నియామకం అయ్యారు) నిన్న వినుకొండ ఆస్పత్రులను లిఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు , వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు లి అధికారులతో కలసి పర్యవేక్షించారు. సిబ్బంది నియామకం గురించి అధికారులకు వివరించారు. కరోనా బాధితులకు మెరుగైన చికిత్స అందించుటకు సిబ్బంది అవసరం ఉందని, తక్షణ0 నియమించాల్సిందిగా కోరారు. ఈరోజు జిల్లా అధికారులు వినుకొండ ఆస్పత్రిలో సిబ్బందిని నియమించారు.తక్షణం స్పందించి నియామకాలు జరిపిన జిల్లా అధికార యంత్రాంగానికి ఎంపీ అభినందనలు తెలిపి, ధన్యావాదాలు తెలియజేశారు.అన్ని




ఆస్పత్రుల్లో సిబ్బంది కొరత లేకుండా నియామకాలు జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎంపీ అన్నారు.కొత్త సిబ్బంది సేవలను ప్రజలు వినియోగించుకోవాలి అని ఎంపీ సూచించారు.

# అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి:సిపిఎం పార్టీ



మంత్రాలయం,మే 03, ప్రజాపాలన ప్రతినిధి: మంత్రాలయం మండలంలో అర్హులైన బడుగు బలహీన వర్గాలకు ఇంటి స్థలాలు వెంటనే ఇవ్వాలని సిపిఎం పార్టీ మంత్రాలయం మండల కార్యదర్శి హెచ్ జయరాజు కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వీరేష్ డిమాండ్ చేశారు మంత్రాలయం మండలం చిలకలదోన గ్రామ సచివాలయం దగ్గర ఇంటి స్థలాలు లేని నిరుపేదలు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఎం నాయకులు మాట్లాడుతూ ఇంటి స్థలాల కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా పేదలకు ఒక వరం లాగా ఈ పథకాన్ని ప్రారంభించింది జగనన్న పరిపాలన లో ప్రతి పేదవాడు నాకు ఇంటి స్థలం వస్తుందని సంతోషంతో ఉన్నప్పటికీ పేదల సంతోషంపై కారంపొడి చల్లి నట్లు అయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు చాలా గ్రామాల్లో చూస్తే సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు మాత్రం ఇంటి స్థలాలు రాలేదు గానీ అంతో ఇంతో ఆర్థికంగా బలిసిన వాళ్లకే ఇంటి స్థలాలు ఇవ్వడం అనేది బాధాకరమైన విషయం జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి ఒక్క పేద లు సంతోషించి దేవుని లా భావించారు కానీ అలాంటి పేదలకు ఇంటి స్థలాలు పైన అన్యాయం జరుగుతుంది మండలం లో ప్రతి గ్రామంలో నిజమైన పేదలను గుర్తించి ఇంటి స్థలాలు ఇవ్వాలి చిలకలదోన గ్రామం లో చాలామందికి ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీలకు ఇంటి స్థలాలు లేవు లేనివారికి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలని ప్రభుత్వాన్ని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు అర్హులుగా ఉన్న పేదలకు ఇంటి స్థలాలు రాకపోతే అందరినీ ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ధర్నా అనంతరం సచివాలయం విఆర్వో ప్రకాశం కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దళిత పేదలు మహానంది శాంతి చిట్టెమ్మ మేరీ సుధారాణి హైమావతి స్వరూప రాజు రామన్న నరసింహులు యాకోబు పురుషోత్తం యేసు గురు పాల్గొన్నారు



ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 04, మే 2021

# ఓటర్లు చెబుతున్న గుణపాఠం

స్వోత్కర్షలు, భావోద్వేగాలు, ప్రచారపటాటోపాలు ఏ పార్టీనీ గద్దెనెక్కించలేవు సరిగదా... ప్రత్యర్థి పక్షం మెజారిటీని తగ్గించడం కూడా సాధ్యపడదని నాలుగు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం నిరూపించాయి. తృణమూల్ కాంగ్రెస్, బీజేపీల మధ్య హోరాహోరీ పోరు సాగిన పశ్చిమ బెంగాల్ గురించి ప్రత్యేకించి ప్రస్తావించుకోవాలి. 'దీదీ...ఓ దీదీ' అంటూ ప్రధాని నరేంద్రమోదీ వ్యంగ్యంగా సంబోధించిన తీరు జనం మెచ్చలేదని ఫలితాలు చెబుతున్నాయి. 294 స్థానాలున్న ఆ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ గతంతో పోలిస్తే తృణమూల్ పరిస్థితి మెరుగైంది. అధికారంలోకి రావడం లాంఛనమే అన్నట్టు ప్రవర్తించిన బీజేపీ రెండంకెల సంఖ్యను దాటలేక చతికిలబడింది. తృణమూల్‌నుంచి ఆఖరి నిమిషంలో లంఘించి కాషాయ తీర్థం పుచ్చుకున్నవారిలో అత్యధికులను ఓటర్లు గంపగుత్తగా తిరస్కరించటం విశేషం. అవకాశవాదులను ఎక్కడైనా జనం మెచ్చరని మరోసారి నిరూపణ అయింది. బెంగాల్ వైఫల్యంతో దిగాలుగా వున్న బీజేపీకి నందిగ్రామ్‌లో మమత ఓడిపోవటం... గతంలో మూడు సీట్లున్న రాష్ట్రంలో ఇప్పుడు 75 సాధించటం కొంతలో కొంత ఊరట. కానీ 2019నాటి లోక్‌సభ ఎన్నికల్లో గెల్చుకున్న 18 స్థానాలను అసెంబ్లీ స్థానాలకు వర్తింపజేసి లెక్కేస్తే ఇప్పుడు సీట్లు తగ్గినట్టే భావించాలి. పాలకపక్షానికే తిరిగి పగ్గాలు అప్పగించినచోట ఆ పక్షానికి సారథిగా వున్నవారు పరాజయంపాలు కావటం ఊహించని పరిణామం. దేశ చరిత్రలో ఇదే మొదటిసారి. నందిగ్రామ్ విజయం బీజేపీకి అంత సులభంగా దక్కలేదు. ట్వంటీ ట్వంటీ క్రికెట్ ఆటను తలదన్నేలా చివరి వరకూ ఉత్కంఠభరితంగా సాగింది. ఒక దశలో విజేత ఎవరన్న అయోమయం సాగింది. ఎట్టకేలకు 1,736 ఓట్ల మెజారిటీతో సువేందుకే నందిగ్రామ్ దక్కింది. వామపక్షాలది దయనీయమైన స్థితి. 2016లో గెల్చుకున్న 76 స్థానాల్లో లెఫ్ట్ ఫ్రంట్ కూటమికి ఇప్పుడు దక్కింది ఒక్కటే. ఇక నాలుగు దశాబ్దాలుగా పాటిస్తున్న సంప్రదాయాన్ని కాదని కేరళ ప్రజలు వరసగా రెండోసారి కూడా వామపక్ష ప్రజాతంత్ర ఫ్రంట్(ఎల్‌డీఎఫ్)కు అధికారాన్ని అప్పగించారు. అంతేకాదు...మునుపటితో పోలిస్తే మరో తొమ్మిది స్థానాలు అదనంగా ఇచ్చారు. కరోనాను ఎదుర్కొనడంలో, సంక్షేమ పథకాలు అమలు చేయడంలో అందరి ప్రశంసలూ పొందిన ముఖ్యమంత్రి పినరయి విజయన్‌దే ఈ విజయం. సెంటిమెంటు ప్రకారం ఎటూ తమదే అధికారమని భావించిన యూడీఎఫ్‌కు ఇది ఊహించని షాక్. అధికారం రాకున్నా బీజేపీకి మెరుగైన సంఖ్యలో సీట్లు లభించవచ్చని చాలామంది అంచనా వేశారు. తీరా గతంలో గెల్చుకున్న 8 స్థానాలూ కూడా బీజేపీ చేజార్చుకుంది. మెట్రో మ్యాన్ శ్రీధరన్‌ను సీఎం అభ్యర్థిగా ప్రచారం చేసినా ఏమాత్రం ఫలితం లేకపోగా ఆయనే ఓడిపోయారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రన్ పోటీచేసిన రెండుచోట్లా ఓడిపోయారు. శబరిమల వివాదంలో బీజేపీ మాదిరే జనం మనోభావాలను ఓట్ల రూపంలో మలుచుకోవడానికి కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. సిద్ధాంతాలకు నీళ్లొదిలి గెలవడానికి ఏం చేయడానికైనా సిద్ధపడితే జరిగేది ఇదే. నిరసనలతో అట్టుడికిన అస్సాంలో తిరిగి అధికారంలోకి రావడం, చిన్నదైనా పుదుచ్చేరిలో తన కూటమికి అధికారం దక్కడం బీజేపీకి పెద్ద ఊరట. అస్సాంలో తిరిగి బీజేపీకే అధికారం వస్తుందని సర్వేలు చెప్పినా, హంగ్ అసెంబ్లీ తప్పకపోవచ్చని పలువురు అనుకున్నారు. కాంగ్రెస్%--%ఏఐడీయూఎఫ్%--%బీపీఎఫ్ కూటమి పోలైన ఓట్లలో 42 శాతం తెచ్చుకుని ఎన్‌డీఏ కూటమికి దీటుగా నిలిచినా ఆమేరకు సీట్ల సంఖ్య పెరగలేదు. పెద్ద దిక్కులేని తమిళనాట సర్వేలు చెప్పినట్టు డీఎంకేకు అధికారం వచ్చినా అన్నాడీఎంకే కూటమి సైతం ఊహించని రీతిలో మెరుగైన పనితీరు చూపింది. అక్కడ సినీ గ్లామర్ కనుమరుగుకావడం గమనార్హం. కమల్‌హాసన్, కుష్బూ, శరత్‌కుమార్‌లు ఓటమిపాలయ్యారు. డీఎంకే రాజకీయాల్లో తండ్రిచాటు బిడ్డగా 'వెయిటింగ్'లో వున్న స్టాలిన్ అయిదు దశాబ్దాల అనంతరం సీఎం కాబోతున్నారు. తిరుపతి లోక్‌సభ ఉప ఎన్నికలో గతంలోకన్నా పోలింగ్ శాతం తగ్గినా వైఎస్సార్ కాంగ్రెస్ అధిక ఓట్లు గెల్చుకుని ప్రత్యర్థి పక్షాలను ఖంగుతినిపించింది. దేశం నలుమూలలా కరోనా మహమ్మారి స్వైరవిహారం చేస్తున్న దశలో ఈ ఎన్నికలు జరిగాయి. వీటికి రిఫరీగా వుండాల్సిన ఎన్నికల కమిషన్(ఈసీ) మొదలుకొని దాదాపు నేతలంతా ఆ సంగతిని గుర్తించనట్టే ప్రవర్తించారు. భారీ ర్యాలీలతో, బహిరంగసభలతో హోరెత్తించారు. వాటిని చానెళ్లలో చూస్తున్న వేరే రాష్ట్రాలవారు కూడా కరోనా గురించి నిపుణులు వ్యక్తం చేస్తున్నవి అనవసర భయాందోళనలేనని భావించడానికి వీరి బాధ్యతారహిత ప్రవర్తన దోహదపడింది. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేనాటికి కరోనా తీవ్రత దేశంలో అంతగా లేకపోయివుండొచ్చు. అయితే చూడదల్చుకున్నవారికి ప్రపంచం నలుమూలలా ఏమవుతున్నదో కనబడుతూనే వుంది. ఆ పరిస్థితి ఇక్కడ కూడా తలెత్తవచ్చునేమోనన్న అనుమానం ఈసీ పెద్దలకు కలిగివుంటే నెలన్నర ఎన్నికల షెడ్యూల్ రూపొందించేవారు కాదు. షెడ్యూల్ ఇంకా సగం పూర్తికాకుండానే మన దేశంపై కరోనా పంజా విసిరింది. అప్పుడైనా మిగిలిన దశలను సవరిస్తే బాగుండేది. దాని సంగతలావుంచి కరోనా నేపథ్యంలో భిన్నమైన ప్రచార వేదికలను ప్రతిపాదించివుంటే ఈసీ ప్రతిష్ట పెరిగేది. ఏదేమైనా జనం సమస్యలనూ, వారి సంక్షేమాన్ని గాలికొదిలి మతాన్ని, ఇతర భావోద్వేగాలనూ రెచ్చగొడితే ఓట్లు రాలవని ఈ ఎన్నికల్లో ఓటర్లు నిరూపించారు.




## బతుకంతా చీకటి

వెలుగులేదు
మనుషుల మనసుల్లో
వెలుగులేదు
గుండెలో భారంగా
దీనంగా చూపులు చాలుస్తున్నాయి
వీధుల్లో సందడి లేదు
అంతా నిర్మానుష్యం
రహదారులు తారురొడ్డుతో
నీటి ఊటలు కనపడుతున్నాయి
దగ్గరకు వచ్చే వాళ్ళను
దూరంగా ఉండి ఓ వాడిపోయిన దిగులు నవ్వు
మనుషులేప్పుడూ ప్రశాంతంగా బతికారు
ఎప్పుడూ హడావుడిగా బతికితే
కొత్త వ్యక్తి కనపడితే కంగారే
కొత్త గొంతు విన్న కంగారే
రానివాళ్ళు వచ్చిన
ఒకటే అనుమానం
మనుషులను చూసి పక్షులు
జంతువులు బయపడినట్టు
ఇప్పుడు ఊళ్ళో మనుషులను
చూసి మనుషులే బయపడుతున్నారు
అంతా నిర్మానుష్యాం
ఏ చడిచప్పుడు లేదు
ఎక్కడ అర్తనాధాలు
వినపడుతాయో
అని ఒకటే భయం
రోజు గడిస్తే చాలు
ప్రతిరోజూ ఇదే మరలా మాట
వెలుగులేదు
బతుకంతా చీకటి కమ్మిన మెఘంలా ఉంది
తుఫానో గాలి దుమ్మో
ఏదైనా ఒక విపత్తె
ఇక్కడ కరోనా
ప్రమాద హెచ్చరికలు జారీ చేసి వున్నాయి
జాగ్రత
మానవ మనుగడే ప్రశ్నార్థకంగా మారింది.

తంగిరాల. సోని
- 96 766 09 234

## రక్త పోటు (బి.పి ) పై అవగాహన అవసరం

**రక్త పోటు నివారణ దినోత్సవం సందర్భంగా...**



ప్రస్తుత ఆధునిక యుగం లో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చెయ్యరాదు. ఆరోగ్యం పై నిరంతరం అవగాహణ పెంపొందించుకోవాలి. సైలెంటు కిల్లర్ అయినటువంటి బి. పి వ్యాధి పై నిరంతరం ప్రజల్లో అవగాహణ అవసరమని వైద్యనిపుణులు తెలియజేస్తున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు. గుప్పెడంత గుండె మన ఛాతీలో రెండు ఊపిరితిత్తుల మధ్య లో నిశ్చలం గా ఉండే ఓ శరీర అవయవము. గుండె తన క్రమాన్ని , నియమాన్ని తప్పి ఎక్కువగా కొట్టుకున్నా , తక్కువగా కొట్టుకున్నా అది మన జీవనాన్ని శాసించే వ్యాధి ... గుండె జబ్బు. గుండె జబ్బులు రావడానికి గల కారణాల లో రక్తపోటు ఒకటి. ఈ రక్తపోటు ను నిర్లక్షం చేస్తే శరీరంలోని అవయవాల మీద ప్రభావం పడి ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుంది. రోజు రోజు కు బ్లడ్ ప్రెజర్ తో భాదపడుతున్నవారు అధికమగుచున్నారు. వీరిలో వృద్దుల తో పాటు యువకులు కూడ అధిక శాతం లో ఉండటం ఆందోళన కల్గించే విషయమని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మారుతున్న కాలం తో పాటు ఆహారపు అలవాట్ల లోను పెను మార్పులు వచ్చిన తరుణం లో బయట దొరికే జంక్ ఫుడ్ ల కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు . ఈ జంక్ ఫుడ్ తినటం వల్ల యుక్త వయస్సు వారు కూడా అనేక రోగాల బారిన పడుతున్నారు. అలాగే తీవ్ర మానశిక వత్తిడి , మారిన ఆహారపు అలవాట్లు, కల్తీ ఆహారపు వస్తువులు ,వాయు,ధ్వని కాలుష్యం, అధికంగా ఉప్పు వాడటం మొదలగు నటువంటి ప్రధాన కారణాల వల్ల అనారోగ్యపాలవుతున్నారని వైద్యులు పేర్కొంటున్నారని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. ఈ కారణాల వల్ల చిన్న వయస్సు నే అధిక రక్త పోటుకు గురి అగుచున్నారు. బి పి తో పాటు పక్షవాతం ,గుండె , కిడ్నీ ,మూత్ర పిండాల సంబందిత వ్యాధులు వెంటాడుతున్నాయి. ప్రపంచ ఆరోగ్య సూచన ప్రకారం ఉప్పును ప్రతి ఒక్కరు మోతాదు మించి తీసుకుంటున్నట్లు సర్వే ల ద్వార తెలుస్తుంది. దీని కారణంగానే యుక్త వయస్సు వారు కూడా బిపి కి గురి అగుచున్నారు. అలాగే కొంత మంది బిపి ని గుర్తించక వేరే వ్యాధుల బారిన పడుచున్నారు. కావున మంచి జీవన శైలి తో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి తెలిపారు.

కొన్ని జాగ్రత్తలు:

రక్త పోటు ఉన్న వారికి కొంతమంది లో బయటకి ఏమీ లక్షణాలు కనబడవు. చాప కింద నీరులా ఇది శరీరానికి కొంత హాని చేసిన తరువాత మరో సందర్భంలో ఎప్పుడో బయట పడి అనారోగ్యపాలవుతాము. కావున రక్త పోటు ఎంత ఉందో అవకాశం దొరికినప్పుడల్లా బి పి చూసుకుంటూ ఉండాలని సామాజిక కార్యకర్త పి. మహమ్మద్ రఫి సూచించారు. పొగ తాగటం మానుకోవటం, బరువుని అదుపులో పెట్టటం, ఆరోగ్యమైన ఆహారం తినటం, తినే తిండిలో పుష్కలంగా కాయగూరలు, పళ్ళు, దినుసులు, కొవ్వు తక్కువ ఉన్న పాలు, పెరుగు, మొదలయిన పదార్థాలు ఉండటం మంచిది. ప్రతి రోజూ నియమం తప్పకుండా వ్యాయామం చెయ్యాలి. ఆహారంలో ఉప్పు తగ్గించాలి. ఆల్కహాల్ మాదక ద్రవ్యాలు తీసుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఆయా సీజన్ లో దొరికే. పండ్లు ,కూరగాయలు ,ఇతర తృణదాన్యాలను ఆహారముగా తీసుకుని జీవించినట్లయితే శరీరానికి కావలసిన అన్నిరకాల పోషకాలు లభిస్తాయని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు.


**పి. మహమ్మద్ రఫి**
**సామాజిక కార్యకర్త, డోన్**

## ఆక్సిజన్ కొరతను అధిగమించాలి..



కరోనా సెకండ్ వేవ్ భారత ఆరోగ్యరంగంలో లోపాలను ఎత్తిచూపింది. వైద్యం కోసం ఎదురుచూస్తూ కరోనా రోగులు చనిపోతున్నారు. ఆస్పత్రుల్లో శ్వాస తీసుకోవడంలో తీవ్ర సమస్యలు ఎదుర్కుంటున్నవారికి వైద్యం చేయడానికి డాక్టర్లు రాత్రింబవళ్లూ శ్రమిస్తున్నారు. బెడ్ దొరికినవారికి, ఆక్సిజన్ అందించడానికి ప్రయత్నిస్తున్నారు. సోషల్ మీడియాలో ఆక్సిజన్ సిలిండర్ కావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. అయినా, ఆక్సిజన్ కోసం ఇంత భయానక పరిస్థితి ఎందుకు ఏర్పడింది. ఆక్సిజన్ డిమాండ్ ఇంతలా ఎందుకు పెరిగింది. కరోనా కేసులు వేగంగా పెరగుతుండడం వల్ల, టెస్టులు, చికిత్స కోసం చాలామంది వేచిచూడాల్సి వస్తోందని నిపుణులు చెబుతున్నారు. అవి ఆలస్యం కావడంతో, పరిస్థితి ఘోరంగా మారుతోంది, ఆస్పత్రుల్లో చేర్చాల్సిన పరిస్థితి వస్తోంది. పరిస్థితి తీవ్రంగా ఉండడంతో జనం భయపడి ఆస్పత్రుల్లో చేరుతున్నారు. ఫలితంగా హై-ఫ్లో ఆక్సిజన్ డిమాండ్ పెరుగుతోంది. దాంతో, గత ఏడాది కంటే ఈసారీ దానిని ఎక్కువ సరఫరా చేయాల్సి వస్తోంది. ఇది ఎప్పుడు ముగుస్తుందో ఎవరికీ తెలీడం లేదు. ప్రభుత్వం కూడా ఇలాంటి పరిస్థితి వస్తుందని అసలు ఊహించలేదు. అనేక రాష్ట్రాలు ఆక్సిజన్ కొరత ఉన్నట్లు ప్రకటిస్తున్నాయి. భారత్ కేవలం ఆక్సిజన్ కొరతను మాత్రమే ఎదుర్కొంటోందా? లేదా మరేదైనా సమస్య ఉందా? అన్నది నేడు చర్చనీయాంశంగా మారింది. భారత రోజువారీ ఆక్సిజన్ ఉత్పత్తి సామర్థ్యం 7,127 మెట్రిక్ టన్నులు ఈ కరోనా మహమ్మారికి ముందు భారతదేశానికి రోజుకు 750 నుంచి 800 మెట్రిక్ టన్నుల మెడికల్ ఆక్సిజన్ అవసరం ఉండేది. మిగతా అంతా పారిశ్రామిక అవసరాలకు ఉపయోగించేవారు. కరోనా సెకండ్ వేవ్ నేపథ్యంలో భారతదేశానికి మెడికల్ ఆక్సిజన్ అవసరం ఏప్రిల్ 12 నాటికి 3,842 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఆ తర్వాత ఏప్రిల్ 22 న దాని అవసరం 6,785 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఏప్రిల్ 18 నుంచి పారిశ్రామిక సరఫరా పూర్తిగా దెబ్బతింది. భారతదేశంలోలో తగినంత ఆక్సిజన్ ఉందా? అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. నిపుణుల అంచనా ప్రకారం నిజానికి భారతదేశంలో ప్రస్తుతం ఉన్న ఆక్సిజన్ సామర్థ్యం ప్రస్తుత డిమాండ్ ను తీర్చడానికి సరిపోతుంది. అయితే ప్రస్తుతం ప్రధాన సమస్య ఏంటంటే, ప్రస్తుతం దేశంలో ఆక్సిజన్ సరఫరా తగినంత ఉంది. ఎక్కువ డిమాండ్ ఉన్న ప్రదేశాలలో సరఫరా అందుబాటులో లేకపోవడమే అసలైన సమస్య. సరైన సమయంలో సరైన చోటుకు రవాణా చేయలేక పోవడమే ప్రధాన సమస్యగా చెప్పవచ్చు. రవాణా చేసేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇతర ప్రధాన సవాళ్లు భారతదేశంలో ఆక్సిజన్ రవాణాకు కేవలం 1,172 ఆక్సిజన్ క్రయోజనిక్ ట్యాంకర్లు మాత్రమే ఉన్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఇవి ఏ మాత్రం సరిపోవు. మెడికల్ ఆక్సిజన్ ఉత్పత్తిదారుని నుంచి రోగి బెడ్ వరకు చేరే సమయం 3-5 రోజుల నుంచి 6-8 రోజులకు పెరిగింది. ప్రజలు భయాందోళనలతో ఆక్సిజన్ కాన్సంట్రేటర్లను, సిలిండర్లను నిల్వ చేయడం ప్రారంభించారు. సమస్య ఎప్పుడు మొదలవుతుందంటే, రోజువారీ కరోనా కేసులు 2,50,000 నుంచి 5,00,000 లకు పెరిగినప్పుడు పరిస్థితి అదుపు తప్పే అవకాశం ఉంది. అప్పుడు మనకు సమస్య అవుతుంది. ఈ కొరతను అధిగమించేందుకు భారత్ ఏం చేయాలంటే, దిగుమతుల ద్వారా భారత్ 50,000 మెట్రిక్ టన్నుల వైద్య ఆక్సిజన్ అందుకోవాల్సి ఉంది. ట్యాంకర్లు కూడా దిగుమతి అవుతున్నాయి. కొత్త ట్యాంకర్లను తయారు చేస్తున్నారు. వన్ వే ప్రయాణాన్ని వేగవంతం చేయడానికి వైమానిక దళం ఖాళీ ట్యాంకర్లను కూడా విమానంలో రవాణా చేస్తోంది. రైళ్లు కూడా ట్యాంకర్లను రవాణా చేయడం ప్రారంభించాయి. దేశంలో ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ గత ఏడాది అక్టోబర్‌లో బిడ్స్ ఆహ్వానించింది. అయితే భారత్‌లో కరోనా వచ్చి అప్పటికే 8 నెలలకు పైనే అయ్యింది. ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామంటూ కేంద్రానికి ఎన్నో ప్రతిపాదనలు వచ్చాయి. 162 సంస్థలకు కేంద్రం అనుమతులు కూడా ఇచ్చింది. కానీ, ఇప్పటివరకూ 33 ప్లాంట్లు మాత్రమే ఏర్పాటయ్యాయని, ఏప్రిల్ చివరికల్లా 59 ప్లాంట్లు, మే చివరికి 80 ప్లాంట్లు సిద్ధమవుతాయని కేంద్రం చెబుతోంది. ఏదిఏమైనా ఆక్సిజన్ కొరత ఏర్పడటంతో కరోనా రోగులు మరణిస్తున్నారు. కరోనా రోగులు కాపాడటానికి అవసరమయిన ఆక్సిజన్ ఉత్పత్తి చేసేందుకు, పంపిణీ చేసేందుకు, అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

## మాజీ ఎంపీ సబ్బం హరి మృతి పట్ల నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు సంతాపం




నరసరావుపేట, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:మాజీ ఎంపీ,టీడీపీ సీనియర్ నేత సబ్బం హరి మృతి పట్ల నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కరోనా బారిన పడి ఆయన మృతి చెందడం బాధాకరమన్నారు.ఆయన త్వరగా కోలుకోవాలని అంతా ఆశించామని,ఇంతలోనే మరణవార్త వినాల్సి రావడం దురదృష్టకరమన్నారు.విశాఖ మేయర్, ఎంపీగా ఆయన ప్రజలకు విశేషమైన సేవలు అందించారని, సమస్యలపై పోరాడి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.ఆయన మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## పందులు స్వైర విహారం




బెల్లంకొండ: (ప్రజా పాలన) మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లో పందులు స్వైర విహారం చేస్తున్నాయని స్థానిక ప్రజలు చెబుతున్నారు అసలే కరోనా సెకండ్ వేవ్ తో ప్రజలు అల్లాడుతుంటే ఈ పందుల తో కొత్త రోగాలు ఏర్పడే అవకాశం ఉందని ప్రజలు భయానికి గురవుతున్నారు పందుల కాపలాదారులు పందులను విడిచి పెట్టడంతో అవి ప్రధాన సెంటర్లో బెల్లంకొండ పంచాయతీ వారు ఏర్పాటు చేసిన సిమెంటు వరలలో దుకాణదారులు చెత్తాచెదారం వేయడంతో అవి తినడానికి ఎగబడుతూ ప్రజల మీదకి పడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు ఇకనైనా పంచాయితీ అధికారులు పందుల యజమానులు చెప్పి ప్రధాన సెంటర్లో కి రాకుండా చేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు

## పాఠాలకు ప్రతిబంధకంగా మారిన ఎన్నికలు

అనంతపురం, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలో ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల ఫలితాల కౌంటింగ్ కోసమని గత నెల ఏప్రిల్ ఆరవ తేదీ నుండి జిల్లా కేంద్రంలోని కెఎస్ఎన్ మహిళా డిగ్రీ కళాశాలను ప్రభుత్వం తీసుకుంది. కళాశాలలో ఉన్న అన్ని తరగతి గదులు స్ట్రాంగ్ రూమ్స్ గా, కౌంటింగు సెంటర్లుగా, రెసెప్షన్ సెంటర్లుగా ఏర్పాట్లు చేశారు. తరగతి గదుల్లో ఉన్న బెంచీలు, కుర్చీలు బయటకు వేశారు. విద్యార్థులకు పాఠాలు చెప్పాలంటే ప్రతిబంధకంగా ఉంది. నెల రోజులనుండి కళాశాల ఆవరణము లోను తరగతి గదులల్లోను పోలీసు వారు విడిచిన దుస్తులు, బనియన్లు, అండర్వేర్లు దర్శనమిస్తున్నాయి. ఎప్పుడు కౌంటింగు కి అనుమతిస్తారో అని కళాశాల అధ్యాపకులు ఎదురుచూస్తున్నారు. కళాశాల లోనే తిన్న ప్లేట్లు, పేపర్ గ్లాసులు పడివేయడం కళాశాల దుర్గంధ పూరితంగా తయారయ్యింది. ప్రక్కనే కోవిడ్ సూపర్స్పెషాలిటీ ఆసుపత్రి, క్యాన్సర్ ఆసుపత్రి ఉండడం వలన రాత్రి పగలు అన్న తేడా లేకుండా నిత్యం రద్దీగా ఉంటున్నది. పేషేంట్ అటెండంట్స్, కోవిడ్ పేషేంట్ల తాకిడి ఎక్కువగా ఉంటున్నది. కోవిడ్ రోగులను ప్రైవేటు కార్లల్లో, వాహనాలలో తీసుకురావడం దారి పొడువునా పదుల సంఖ్యలో వాహనాలు ఉంటున్నా పట్టించుకునే నాథుడే లేడు. వీరు తిని వదిలేసిన తిండి పదార్థాలతో కళాశాలలోను, ఆసుపత్రులలోను చెత్త పేరుకు పోయింది. ఇంత విపత్కర పరిస్థితులలో చదువు సంగతి దేవుడెరుగు, బ్రతికి ఉంటె బలుసాకు తినవచ్చని విద్యార్థినులు ఇంటి పట్టున ఉంటున్నారు.





# రాష్ట్రవ్యాప్తంగా సజావుగా సాగుతున్న నిత్యావసరాల పంపిణీ

- ◆ 14.41 లక్షల కార్డులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశాం
- ◆ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని



గుడివాడ,ప్రజాపాలన ప్రతినిధి మే 3: రాష్ట్రవ్యాప్తంగా మే నెలకు సంబంధించి నిత్యావసరాల పంపిణీ కార్యక్రమం సజావుగా సాగుతోందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. సోమవారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని మీడియాతో మాట్లాడారు. మే, జూన్ నెలల్లో బియ్యం కార్డులున్న కుటుంబాల్లో ఒక్కో సభ్యుడికి 10 కేజీలు చొప్పున సార్టెక్స్ స్వర్ణ రకం మధ్యస్థ సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందు కోసం సీఎం జగన్మోహనరెడ్డి రూ. 800 కోట్లను వెచ్చిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మొత్తం ఒక కోటి 47 లక్షల 27 వేల 764 బియ్యం కార్డులు ఉన్నాయని తెలిపారు. గత ఏడాది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన లాక్ డౌన్ ఆంక్షల కారణంగా పేదలు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశ్యంతో 16 విడతలుగా ఉచిత నిత్యావసరాల పంపిణీని చేపట్టామన్నారు. కరోనా సెకండ్ వేవ్ ఉధృతమైన నేపథ్యంలో మరోసారి ఉచితంగా బియ్యాన్ని మే, జూన్ నెలల్లో పంపిణీ చేస్తున్నామన్నారు. ఇదిలా ఉండగా ప్రకాశం జిల్లాలో మొత్తం 9 లక్షల 96 వేల 073 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 36 వేల 969 కార్డులకు ఉచితంగా బియ్యాన్ని అందజేశామన్నారు. అలాగే కర్నూలు జిల్లాలో మొత్తం 12 లక్షల 13 వేల 940 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 60 వేల 541 కార్డులకు, పశ్చిమగోదావరి జిల్లాలో మొత్తం 12 లక్షల 42 వేల 454 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 60 వేల 400 కార్డులకు, వైఎస్సార్ కడప జిల్లాలో మొత్తం 8 లక్షల 13 వేల 453 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 88 వేల 664 కార్డులకు, చిత్తూరు జిల్లాలో మొత్తం 11 లక్షల 54 వేల 977 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 23 వేల 628 కార్డులకు, విశాఖపట్నం జిల్లాలో మొత్తం 12 లక్షల 72 వేల 917 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 28 వేల 566 కార్డులకు, విజయనగరం జిల్లాలో మొత్తం 6 లక్షల 95 వేల 821 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 67 వేల 547 కార్డులకు, అనంతపూర్ జిల్లాలో మొత్తం 12 లక్షల 16 వేల 927 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 17 వేల 429 కార్డులకు, గుంటూరు జిల్లాలో మొత్తం 14 లక్షల 78 వేల 955 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 39 వేల 372 కార్డులకు, తూర్పుగోదావరి జిల్లాలో మొత్తం 16 లక్షల 44 వేల 964 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు ఒక లక్షా 47 వేల 680 కార్డులకు, కృష్ణాజిల్లాలో మొత్తం 12 లక్షల 98 వేల 567 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 78 వేల 405 కార్డులకు, శ్రీకాకుళం జిల్లాలో మొత్తం 8 లక్షల 11 వేల 716 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 48 వేల 861 కార్డులకు, నెల్లూరు జిల్లాలో మొత్తం 8 లక్షల 87 వేల 002 బియ్యం కార్డులు ఉండగా ఇప్పటి వరకు 43 వేల 269 కార్డులకు ఉచితంగా బియ్యాన్ని అందజేసినట్టు మంత్రి కొడాలి నాని తెలిపారు.

## నామ మాత్రం దాడులు చేసి కంటి తుడుపు చర్యలు చేపట్టారు..!?

**" పేషంట్ల వద్ద అధికంగా డబ్బులు వసూలు చేసిన ఆస్పత్రిపై చర్యలు ఏమైనా తీసుకుంటారా..?సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలో ప్రత్యేక బృందం తనిఖీ"**



చిలకలూరిపేట, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లాలోని కోవిడ్ ఆస్పత్రులను తనిఖీ చేయడానికి ప్రత్యేక బృందాలను జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ నియమించారు. ఈ తనిఖీల్లో భాగంగా ప్రత్యేకాధికారితో పాటు ఎం.పి.డి.ఓ, తహాశీల్దార్, ప్రభుత్వ వైద్యులు టీమ్ చిలకలూరిపేటలోని కొమ్మినేని సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని తనిఖీచేసినట్లు వారు మీడియాకు వివరించారు. ఆక్సిజన్ సరఫరా ఎలా ఉంది ఒక బెడ్ కు ఎంత వసూలు చేస్తున్నారు. తదితర వివరాలను కోవిడ్ పేషెంట్ల వద్ద సేకరించినట్లు తెలిపారు. అయితే పేషెంట్ల వద్ద అధికంగా డబ్బు వసూలు చేస్తున్నట్లు... అధిక బెడ్స్ ఉన్నట్లు వారి తనిఖీలో వెల్లడైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈ ఆస్పత్రిపై అనేక ఫిర్యాదులు కూడా వచ్చినట్లు ఈ ఫిర్యాదుల్లో భాగంగా వీరు తనిఖీ చేసినట్లు తెలుస్తుంది. ఈ ఆసుపత్రితో పాటు మరికొన్ని ఆస్పత్రులను తనిఖీ చేయనున్నట్లు వారు వివరించారు...సదరు తనికిలపై పట్టణ ప్రజలు చికిత్స పొందుతున్న పేషెంట్ ల తాలూకు బంధువులు,అధికారులు తనిఖీలు చేస్తున్నారు.గాని చర్యలు ఏమి తీసుకోవడం లేదని రోజుకి 70,నుంచి 80వేలు ఒక్కో పేషేంట్ కి ఫీజులు వసూలు చేస్తున్న విషయం అందరికి తెలిసిందేనన్ని..అధికారులకు తెలియదా...? అంటూ పేషేంట్ల తాలూకు బంధువులు అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఏ అధికారి వచ్చిన దాడులు, తనిఖీలు అంటూ నానా హడావిడి చేసి తూ...తూ.. మంత్రంగా తనిఖీలు నిర్వహించి కంటి తుడుపై చర్యలే తప్ప వీళు ృచర్యలు ఏమి తీసుకోరు అని ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు.....ఇప్పటికైనా జిల్లా అధికారులు కోవిడ్ బారినపడిన వారికి వైద్యం పేరిట లక్షల రూపాయలు ఫీజుల రూపంలో దోపిడీ చేస్తున్న కార్పొరేట్ హాస్పిటల్స్ పైన వారికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని దోపిడీని అరికట్టి కోవిడ్ బారిన పడి వైద్యం అందని పేద, మధ్య తరగతి వారికి వైద్యం అందేలా చర్యలు తీసుకోవలని వారు జిల్లా అధికారులను వేడుకుంటున్నారు.

## నరసరావుపేట వైఎస్ ఆర్ జిల్లా వైద్యశాలలో 55 మంది వైద్య సిబంది నియామకం





నరసరావుపేట, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కృషితో లింగంగుంట్ల డా.వై యెస్ ఆర్ జిల్లా ప్రభుత్వ వైద్యశాల(కోవిడ్ వైద్యశాల) నందు అదనంగా 55 మంది సిబ్బందిని నియమించిన ప్రభుత్వం.కరోనా ప్రారంభ దశ నుండి నేటి వరకు నరసరావుపేట నియోజకవర్గ స్థాయిలో నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రతి రోజు అధికారులతో సమీక్షిస్తూ ఎక్కడ ఏ అవసరం వున్నా, ఎవరికి ఏ అత్యవసర పరిస్థితి వచ్చినా తక్షణమే స్పందిస్తూ ఎన్నో ప్రాణాలను కాపాడుతూ ఒక వైద్యునిగా తన అనుభవాన్ని రంగరించి తన నియోజకవర్గ ప్రజలను కాపాడుకుంటూ వస్తూ వారి ఆరోగ్య సంరక్షణే పరమావధిగా భావించి నాడు కరోనా ప్రారంభ దశలో లింగంగుంట్ల నందు నిరుపయోగంగా ఉన్న వైద్యశాలను ముఖ్యమంత్రి శ్రీ వై యెస్ జగన్మోహన్ రెడ్డి వద్దకు వెళ్లి అన్ని రకాల అనుమతులు తీసుకుని కోవిడ్ వైద్యశాలగా ప్రారంభించటంలో విజయవంతులయ్యారు. అదే విదంగా నేడు సెకండ్ వేవ్ ఉధృతంగా ఉన్న నేపధ్యంలో రోజుకు 202 మంది ఇన్ పేషెంట్లకు సేవలందిస్తున్న తరుణంలో సిబ్బంది కొరత ఉన్న కారణంగా తక్షణమే సిబ్బందిని నియమించాలని ఆరోగ్యశాఖ మంత్రి ఆళ్ల నాని తో సంప్రదింపులు జరిపి 55 మంది అదనపు సిబ్బందిని నియమించారు. వారిలో

స్టాఫ్ నర్సులు – 30
డాక్టర్లు – 4
ఎం.ఎన్. ఓ.లు– 13
డేటా ఎంట్రీ ఆపరేటర్లు– 6
లాబ్ టెక్నీషియన్ – 2

ఈ విదంగా నియోజకవర్గంలో ఏ ప్రాంతంలో కరోనా ఏ విదంగా ఉంది,ఎటువంటి నివారణ చర్యలు తీసుకోవాలి అని నిరంతరం అన్ని శాఖల వారితో సమన్వయం చేస్తూ ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదర్శంగా నిలుస్తున్నారు. కావున ప్రజలు కూడా దీనికి సహకరించాలని ,వీలైనంత వరకు ఎవరు కూడా బయటకు రావద్దని, మాస్క్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

## తిరుగులేని విజయం



తిరుపతి, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:ఏపీ రాజకీయాల్లో బలమైన పార్టీగా వైసీపీ నిలిచింది. వైసీపీని గట్టి సామాజిక పునాదుల మీద నిర్మించడంతో జగన్ సక్సెస్ అయ్యారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు పక్కన పెడితే పదేళ్ళుగా జగన్ చేసిన సోషల్ ఇంజనీరింగ్ ఫలితాలే ఇపుడు వరస విజయాలుగా వస్తున్నాయి అని చెప్పాలి. తిరుపతి లోక్ సభ ఉప ఎన్నికల్లో గత మెజారిటీని నిలబెట్టుకోవడం ద్వారా తనకు తిరుగు లేదు అని వైసీపీ గట్టిగా చాటి చెప్పింది. అదే సమయంలో టీడీపీ ధాటీగా పోరాడినా కూడా వైసీపీ ముందు ఆగలేని పరిస్థితిని అంతా చూశారు.ఇక టీడీపీని పక్కన పెట్టి జనసేనతో జట్టు కట్టి తిరుపతి ఉప ఎన్నికల్లో పోటీ చేసిన బీజేపీకి పరాభవమే మిగిలింది. మా తాతలు నేతులు తాగారు అంటే కుదరదు, ఎక్కడో ఢిల్లీలో మోడీని చూపితే జనాలు మెచ్చి ఓట్లు వేయరు. తామున్న చోట బలమేంటో చూపాలి. బహుశా అనుభవం వచ్చింది కాబట్టి ఈ తత్వం బీజేపీకి బోధపడి ఉండాలి. ఇక పవన్ తో కూటమి కట్టినా కూడా గట్టిగా ఆరు శాతం ఓట్లు తెచ్చుకోలేక డిపాజిట్లు గల్లంతు కావడం అంటే కాషాయం పార్టీకి జనాలు కషాయం తాగించినట్లే అనుకోవాలి. ఇక ఏపీలో రెండు బలమైన ప్రాంతీయ పార్టీలు ఉన్నాయి. వాటికి కాదని చేసే మూడవ రాజకీయం చెల్లదు అని తిరుపతి ఫలితం స్ట్రాంగ్ మేసేజ్ ఇచ్చింది.ఇక ఇపుడు బీజేపీకి టీడీపీ ఠక్కున గుర్తుకురావడం ఖాయం. ఎందుకంటే 2014 ఎన్నికల్లో ఆ పార్టీతోనే పొత్తు పెట్టుకుని నాలుగు ఎమ్మెల్యే సీట్లు రెండు ఎంపీ సీట్లు గెలుచుకున్న చరిత్ర ఉంది. ఎంత చెడ్డా ఇప్పటికీ ఏపీలో ముప్పై శాతానికి తగ్గకుండా ఓట్లు టీడీపీకి పడుతున్నాయి. దాంతో వచ్చే ఎన్నికల నాటికి జనసేన, టీడీపీలతో కలసి బీజేపీ కూటమి కట్టవచ్చు. అయితే ఈ కూటమి కట్టినా కూడా వైసీపీని ఎదిరించడం కష్టమనే తిరుపతి ఉప ఎన్నిక ఫలితం చెబుతోంది. ఇక్కడ వైసీపీకి 56 శాతం ఓట్లు వచ్చాయి. బీజేపీ జనసేన కూటమికి 5 శాతం పైగా ఓట్లు వచ్చాయి. టీడీపీకి 32 శాతం ఓట్లు వచ్చాయి. మరి ఈ కూటమి కుదిరినా కూడా 37 శాతం దగ్గరే ఆగిపోవడం ఖాయం.ఇక వచ్చే ఎన్నికలకు మూడేళ్ల వ్యవధి ఉంది. ఈ మూడేళ్లలో జగన్ ప్రభుత్వం మీద వ్యతిరేకత వస్తుంది అనుకోవాలి. అలా వచ్చే యాంటీ ఇంకెంబెన్సీ ఓట్లు ఈ మూడు పార్టీల కూటమి ఒక్కటిగా నిలిచి పంచుకున్నా కూడా వైసీపీని పడదోసి అధికారంలోకి రాలేరు అనే రాజకీయ లెక్కలు చెబుతున్నాయి. వైసీపీకి మీద మోజు ఎంత తగ్గినా యాభై శాతం ఓట్లు ఆ పార్టీ ఖాతాలో పక్కాగా ఉంటాయి. ఇక ఈ మూడు పార్టీలు మరో అయిదారు శాతం ఓట్లు అదనంగా సంపాదించినా కూడా 43 శాతం దగ్గరే ఆగిపోతారు. 2014 ఎన్నికల్లో కూడా 45 శాతం ఓట్లే వచ్చిన సంగతి ఇక్కడ గమనార్హం. నాటి ఊపు కూడా 2024 నాటికి బీజేపీకి మోడీకి, పవన్ కి కూడా ఉండకపోవచ్చు. కాబట్టి జగన్ ఓట్లు ఎంత తగ్గినా కూడా మళ్లీ విజయం ఆయనదే అని ఇప్పటికైతే చెప్పాల్సిందే.

# పట్టు కోల్పోని ప్రాంతీయ పార్టీలు

అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఫలితాల కోసం విపక్షాలు కళ్లల్లో వత్తులు వేసుకుంటున్నాయి. దేశ రాజకీయ భవిష్యత్ ముఖచిత్రానికి ఇవి దర్పణం పట్టబోతున్నాయి. ఇప్పటికే ఎగ్జిట్ పోల్ ఫలితాలను అనేక సంస్థలు అందించాయి. అయితే గతంలో అనేక సందర్భాల్లో ఈ ఫలితాలు తారుమారైన ఉదంతాలున్నాయి. అందుకే కొంత సందేహం. పెట్టకుంటూనే ఏమైనా జరగవచ్చునే అనుమానాలూ ఉన్నాయి. ఎగ్జిట్ ఫలితాలనే ప్రామాణికంగా తీసుకుంటే నాలుగు రాష్ట్రాలకు సంబంధించి స్పష్టత వచ్చినట్లే. అయితే ఎన్నిక మొత్తంలో అతి కీలకంగా భావించిన పశ్చిమబెంగాల్ ఎవరి పరం కాబోతోందనేదే మీమాంస. మిగిలిన రాష్ట్రాల ఫలితాలన్నీ ఒక ఎత్తు. పశ్చిమబెంగాల్ ఫలితం ఒక్కటే ఒక ఎత్తు. 2024లో బారత రాజకీయ రణరంగం ఎలా ఉండబోతోందన్న అంశాన్ని ఆ రాష్ట్రం తేల్చబోతోంది. తాజాగా దేశంలో నెలకొన్న పరిస్థితులు నైతికంగా కేంద్ర ప్రభుత్వాన్ని బలహీనపరిచాయని విపక్షాలు విశ్వసిస్తున్నాయి. తాజా ఫలితాలతో సాంకేతికంగా రాజకీయ సమరంలో కూడా బీజేపీకి ఎదురుదెబ్బ తగులుతుందేమోనని ఆశగా ఎదురు చూస్తున్నాయి. ఒకవేళ ప్రజాతీర్పులో బీజేపీ వెనకంజ వేస్తే 2024లో సమీకరణలే మారిపోవడానికి మార్గం సుగమం అవుతుంది. దేశవ్యాప్తంగా విస్తరించిన బీజేపీకి రాజకీయంగా ఇంకా పూర్తి అదుపులోకి రాని పెద్ద రాష్ట్రాలుగా తమిళనాడు, పశ్చిమబెంగాల్ ను చూడాలి. పశ్చిమబెంగాల్ లో సొంతంగానూ, తమిళనాడులో పొత్తు ద్వారానూ పాగా వేయాలని గడచిన కొన్ని సంవత్సరాలుగా బీజేపీ కసరత్తు సాగిస్తోంది. తమిళనాట ఏఐఏడీఎంకే రూపంలో జీ హుజూర్ ప్రభుత్వం ఇప్పటివరకూ కొనసాగింది. పశ్చిమబెంగాల్ మాత్రం బీజేపీ అగ్రనాయకత్వానికే మమతా బెనర్జీ సవాల్ విసురుతోంది. తన రాజకీయ విస్తరణ సమరంలో ఈ రెంటినీ చివరి కోటలుగా బీజేపీ భావిస్తోంది. అసోం, పుదుచ్చేరి, కేరళ లలో రెండు తమ ఖాతాలోనే పడతాయని ఎగ్జిట్ అంచనాలతో ఆనందంగానే ఉంది. ఇది ముందుగా వేసుకున్న అంచనా యే. ఎగ్జిట్ పోల్స్ కూడా దానినే ధ్రువపరిచాయి. కేరళ పై పెద్దగా ఆశలు పెట్టుకోలేదు. అయితే అక్కడ కనీసం పదిశాతం ఓట్లు , అయిదారు సీట్లు అయినా తెచ్చుకోగలిగితే భవిష్యత్తులో బీజేపీ బలపడటానికి అవకాశముంటుందని అంచనా. . కేరళ లో ఆనవాయితీ తప్పి మరోసారి ఎల్డీఎఫ్ గెలిచే చాన్సులున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. అదే జరిగితే యూడీఎఫ్ కు నేతృత్వం వహిస్తున్న కాంగ్రెసుకు ఎదురు దెబ్బే. 2024 నాటికి జాతీయ స్థాయిలో దాని ప్రాబల్యం మరింత కుచించుకుపోయి ప్రాంతీయ పార్టీల తరహాగానే ఉంటుంది. రీజనల్ పార్టీలతో పొత్తులకు అవి పెట్టే అనేకానేక షరతులను అంగీకరించాల్సి వస్తుంది. జాతీయ ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెసు పార్టీ అనేక చోట్ల ఏదో ఒక ప్రాంతీయపార్టీ చాటున చేరక తప్పని స్థితి ఏర్పడబోతోంది అత్యంత ప్రతిష్టాత్మకంగా , బీకర సమరం సాగింది పశ్చిమబెంగాల్ లోనే. ఎనిమిది విడతల ఎన్నికలతో తృణమూల్ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్రం బావించింది. ఎన్నికల కమిషన్ అమలు చేసింది. ఆ రాష్ట్రంలో తృణమూల్ కార్యకర్తల గూండాయిజం, వసూళ్లు పెరిగాయనేది వాస్తవం. వాటిని నియంత్రించి ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేలా చూడాలనే ఉద్దేశంతో కేంద్రం పెద్ద ఎత్తున సాయుధ బలగాలను రంగంలోకి దింపింది. కాల్పుల వరకూ సంఘటనలు దారి తీశాయి. మరోవైపు చావో రేవో తేల్చుకునేందుకు సిద్దమయ్యారు మమతా బెనర్జీ. అటు మోడీ, అమిత్ షా ల ప్రచారం, ఇటు మమత ఎదురుదాడి మొత్తం బారతదేశాన్ని ఆకర్షించింది. మిగిలిన రాష్ట్రాల ఎన్నికల గురించి ఎవరూ పెద్దగా పట్టించుకో లేదు. పశ్చిమబెంగాల్ దిక్సూచి కాబోతోందని అందరికీ తెలుసు. హోరాహోరీగా సాగిన పోరులో ఫలితం ఏమవుతుందో ఎగ్జిట్ ఫోల్స్ కూడా తేల్చి చెప్పలేకపోయాయి. పశ్చిమబెంగాల్ లో స్వాతంత్ర్య సమయంలో జాతీయ భావనల ప్రభావం ఎక్కువ. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్తలూ అక్కడి నుంచే వచ్చారు. కమ్యూనిస్టుల అధికారంతో పశ్చిమబెంగాల్ జాతీయ వాద భావనల నుంచి సామ్యవాద జోన్ లోకి వెళ్లిపోయింది. మమతా బెనర్జీ కమ్యూనిస్టు ఏకచ్ఛత్రాధిపత్యాన్ని పటాపంచలు చేసి వామపక్షాలను నిర్వీర్యం చేసేశారు. దాంతో బీజేపీ తన సైద్ధాంతిక అజెండాతో రంగ ప్రవేశం చేయడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. పశ్చిమబెంగాల్ మూలాలలో ఉన్న జాతీయతను మళ్లీ మరోసారి బీజేపీ విజయవంతంగా ప్రేరేపించగలిగింది. అందుకే అక్కడ బలమైన ఫోర్సుగా ఎదిగింది. కాంగ్రెసు, వామపక్సాల కూటమి నామమాత్రంగా మారిపోయింది. తృణమూల్ వర్సస్ బీజేపీగానే పోటీ సాగింది.

మమత నెగ్గితే ఆమె కేంద్రంగా మారి విపక్షాలకు జాతీయస్థాయిలో అండ దొరుకుతుంది. బీజేపీయే ముందడుగు వేస్తే దానికి పోటీగా జాతీయ స్థాయి ప్రత్యామ్నాయం [illegible] కావచ్చు. తమిళనాడులో జాతీయ పార్టీలను నిలువరించడమే కాదు, బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిన ఏఐఏడీఎంకే ను తిరస్కరించనున్నట్లు ఎగ్జిట్ పోల్స్ స్పష్టంగానే చెప్పేశాయి. నిజానికి ఇక్కడ ప్రాంతీయ పార్టీలదే పెద్దన్న పాత్ర. జాతీయ పార్టీలు ఏదో కూటమిలో చేరి తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఉంటాయి. గత నాలుగు దశాబ్దాలుగా ఇదే తంతు. బీజేపీ నరేంద్రమోడీ హయాంలో కి వచ్చిన తర్వాత తమిళనాడు పరిస్థితులను సైతం శాసించాలని చూశారు. శశికళను ముఖ్యమంత్రి కాకుండా అడ్డుకున్నారు . తాము చెప్పినట్లు వినే పళని స్వామి, పన్నీరు సెల్వాలకు బాధ్యతలు అప్పగించారు. ఏఐఏడీఎంకే పెద్ద మెజార్టీతో లేకపోయినా కేంద్రం అండదండలతో పూర్తి కాలం అధికారంలో ఉండేలా చూశారు. అందువల్ల ఈసారి ఏఐడీఎంకే అధికారంలోకి వస్తే పూర్తిగా పగ్గాలు కేంద్రం అధీనంలో ఉన్నట్లే లెక్క. అయితే తమిళ తంబీలు ఏఐఏడీఎంకే పై పెద్దగా వ్యతిరేకత లేకపోయినా డీఎంకేకే పట్టంగట్టినట్లుగా ఎగ్జిట్ పోల్ష్ చెబుతున్నాయి. అంటే మరోసారి జాతీయ పార్టీలకు ఇక్కడ సీన్ లేదని చాటిచెప్పడమే. ప్రాంతీయ పార్టీల టర్మ్స్ అండ్ కండిషన్స్ ప్రకారమే నడుచుకోవాలని తేల్చి చెప్పేసినట్లే. వాస్తవ ఫలితాలు ఎగ్జిట్ వర్సస్ ఎగ్జాక్ట్ ను ఎలా రిఫ్లెక్ట్ చేస్తాయో చూడాలి.

## కరోనా మేళగా మారిన కుంభమేళ



డెహ్రాడూన్, మే 3, :దేశంలో కరోనా మహమ్మారి విలయ తాండవం సృష్టిస్తోంది. రోజూ 4లక్షలకు దగ్గరిగా కేసులు, 3వేలకు పైగా మరణాలు సంభవిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరింత ఆందోళనపరిచేలా మధ్యప్రదేశ్ నుంచి ఓ సంచలన రిపోర్టు బయటికి వచ్చింది. ఇటీవల హరిద్వార్‌లో నిర్వహించిన కుంభమేళాకు హాజరైన తమ రాష్ట్రానికి చెందిన వారిలో 99శాతం మందికి కరోనా సోకినట్లు ఆ రిపోర్టు వెల్లడించింది. కుంభమేళాకు వెళ్లొచ్చిన 61 మందిని గుర్తించిన అధికారులు వారికి టెస్టులు చేయగా 60 మందికికరోనా పాజిటివ్ నిర్ధారణ అయింది. దీంతో వీరందరిని హోమ్ ఐసోలేషన్‌లోనే ఉంచి చికిత్స అందిస్తున్నారు. కుంభమేళాలో పాల్గొని రాష్ట్రానికి తిరిగివచ్చిన మరికొందరిని ఇంకా గుర్తించకపోవడంతో వారి ద్వారా వైరస్ ఎంతమందికి వ్యాపిస్తుందోనన్న ఆందోళన నెలకొంది. ప్రపంచంలోని అతిపెద్ద మతపరమైన కార్యక్రమాల్లో ఒకటైన కుంభమేళా నుంచి తిరిగివచ్చిన యాత్రికులు 14 రోజులు విధిగా క్వారంటైన్‌లో ఉండాలని ఇప్పటికే పలు రాష్ట్రాలు ఆదేశాలు జారీచేసిన సంగతి తెలిసిందే. కుంభమేళా నుంచి వచ్చిన వారు కచ్చితంగా 14 రోజులు తప్పనిసరిగా క్వారంటైన్‌లో ఉండాలని ఢిల్లీ ప్రభుత్వం పేర్కొంది. కుంభమేళా జరిగిన రోజుల్లోనే వేయి మందికి తగ్గకుండా రోజూ కేసులు నమోదయ్యేవి. అయితే అక్కడి సామూహిక వ్యాప్తి ద్వారా వైరస్ అంతగా సోకే ప్రమాదం లేదని అధికారులు చెప్పుకొచ్చారు. ఇప్పుడు వారిలో చాలామంది స్వస్థలాలకు వెళ్లిన తర్వాత కరోనా సోకడం కలవరపరుస్తోంది.

## ఛలో ఛలో అంటున్న బిలియనీర్లు

న్యూఢిల్లీ, మే 3,:భారత్‌లో కరోనా సెకండ్ వేవ్ తీవ్రంగా ఉండడంతో రోజూ లక్షల సంఖ్యలో కేసులు నమోదవుతున్నాయి. గత వారం రోజులుగా రోజుకు 3.50 లక్షల కేసులు నమోదవ్వగా ఇప్పుడది 4 లక్షలకు చేరుకుంది. ఈ క్రమంలోనే పలు దేశాలు ఇప్పటికే భారత్ నుంచి వచ్చే విమానాలపై నిషేధం విధించారు. అయితే ఈ నిషేధానికి కొన్ని గంటల ముందే అధిక సంఖ్యలో ప్రైవేట్ చార్టర్డ్ విమానాలు ఇతర దేశాలకు వెళ్లాయి. ఏప్రిల్ 23వ తేదీ నుంచి యూకే భారత విమానాలపై నిషేధం విధించగా అంతకు 24 గంటల ముందే కొన్ని ప్రైవేట్ జెట్‌లు బ్రిటన్‌కు వెళ్లాయి. ఇందుకు గాను ఒక్కో జెట్‌కు 1 లక్ష పౌండ్లు (దాదాపుగా రూ.1 కోటి) చెల్లించారని తెలిసింది. సంపన్నులు అంత భారీ మొత్తంలో చెల్లించి ఇండియా నుంచి యూకేకు వెళ్లిపోయారు. ఇక మే 4వ తేదీ నుంచి అమెరికా కూడా విమానాలను నిషేధించనుండడంతో అమెరికాకు భారీ మొత్తంలో టిక్కెట్‌కు వెచ్చించి మరీ సంపన్నులు భారత్ నుంచి వెళ్లిపోతున్నట్లు సమాచారం.

ఒక్క వన్ వే టిక్కెట్ ధర రూ.7 లక్షలు పలుకుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఇప్పటికే పెద్ద ఎత్తున సంపన్నులు విదేశాలకు వెళ్లిపోయారని తెలుస్తోంది. భారత్‌లో కరోనా విపరీతంగా వ్యాప్తి చెందుతుండడంతోనే వారు దేశాలు దాటి వెళ్తున్నారని ట్రావెల్ ఏజెన్సీ సంస్థలు చెబుతున్నాయి.

## ప్రతిపక్ష పార్టీగా మాపై గొప్ప బాధ్యత ఉంది: అన్నాడీఎంకే



చెన్నై: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత అన్నాడీఎంకే తొలిసారి స్పందించింది. ఆ పార్టీ కోఆర్డినేటర్ పన్నీర్ సెల్వం, కో కోఆర్డినేటర్ పళనిస్వామి మాట్లాడుతూ.. తమకు ఓటేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గత పదేళ్లుగా అన్నాడీఎంకే చేసిన అభివృద్ధి గురించి ప్రజలకు తెలుసని అన్నారు. అధికార ప్రతిపక్షాలు అనేవి నాణేనికి బొమ్మాబొరుసులాంటివని పేర్కొన్నారు. ప్రతిపక్ష పార్టీగా తమపై గురుతర బాధ్యత ఉందన్నారు. తమకు ఓటేసిన ప్రజలకు, వెన్నంటి ఉన్న కూటమి నేతలకు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నట్టు చెప్పారు. విజయం కోసం రాత్రి పగలు కష్టించామని, అయినా ఫలితాలు వ్యతిరేకంగా వచ్చాయన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజా తీర్పును తాము గౌరవిస్తున్నట్టు చెప్పారు. పరిపాలన చక్రానికి ఇరుసులా ఉండి పనిచేయాల్సిన బాధ్యత తమపై ఉందని పన్నీర్ సెల్వం, పళనిస్వామి స్పష్టం చేశారు.

## అన్నీ తానై పరువు కాపాడిన విజయన్



తిరువనంతపురం, మే 3, :ఈశాన్యాన త్రిపుర, తూర్పున పశ్చిమ బెంగాల్, దక్షిణాన కేరళ ఒకప్పుడు కమ్యూనిస్టులకు కంచుకోటల్లా ఉండేవి. వీటిల్లో త్రిపుర, బెంగాల్ లో సీపీఎం పట్టు దశాబ్దాల పాటు కొనసాగింది. కేరళలో మాత్రం పడిలేస్తూ వచ్చింది. ఇప్పుడు మొదటి రెండు రాష్ట్రాల్లో సమీప భవిష్యత్తులో పార్టీ తిరిగి పునర్ వైభవం పొందే పరిస్థితి ఎంతమాత్రం కనపడటం లేదు. ఈ విషయాన్ని పార్టీ పెద్దలే బహిరంగంగా అంగీకరిస్తున్నారు. కేరళలో మాత్రం అయిదేళ్లకోసారి పార్టీ గెలుపు ఓటములతో ముందుకు సాగుతోంది. 1977 తరవాత అధికార పార్టీ రెండోసారి గెలిచిన దాఖలాలు లేవు. అయితే ఈసారి ఆ సంప్రదాయాన్ని తిరిగి రాస్తామన్న ధీమా సీపీఎం వర్గాల్లో కనపడుతోంది. మే 2న ఫలితాలు తమకే అనుకూలంగా ఉంటాయన్న విషయాన్ని [illegible] చెబుతోంది. ఇందుకు కారణం ముఖ్యమంత్రి పినరయి విజయన్ అని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నాయి. గతంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి కమ్యూనిస్టుగా సీఎంగా పేరుగాంచిన ఈఎంఎస్ నంబూద్రిపాద్, తరవాత అధికార పగ్గాలు అందుకున్న అచ్యుత మీనన్, పీకే వాసుదేవ నాయర్, ఈకే నయనార్ వంటి దిగ్గజనేతలు సైతం రెండోసారి అధికారం సాధించడంలో విజయవంతం కాలేకపోయారు. అన్ని పార్టీల మాదిరిగా సీపీఎంకు కూడా దిల్లీలో కేంద్ర నాయకత్వం ఉన్నప్పటికీ కేరళ ఎన్నికల్లో దాని పాత్ర నామమాత్రమే. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి దక్షిణాదికి చెందిన ఏపీ నాయకుడు. మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కారత్ కేరళీయుడే. అయినప్పటికీ ఈ ఇద్దరు అగ్రనేతల పాత్ర కేరళ ఎన్నికల్లో పెద్దగా కనపడలేదు. ఏవో కొన్ని ప్రాంతాల్లో ప్రచారం చేయడం తప్ప వారి పాత్ర లేదనే చెప్పాలి. వాస్తవానికి వారు ప్రజాదరణ కలిగిన నేతలు కూడా కారు. అందువల్ల క్షేత్రస్థాయిలో వారి ప్రభావం నామమాత్రమే. ఈ నేపథ్యంలో ఎన్నికలు పూర్తిగా పినరయి విజయన్ చుట్టూనే తిరిగాయి. భారమంతా ఆయనపైనే పడింది. అభ్యర్థుల ఎంపిక మొదలు ప్రచారం వరకూ అన్నీఆయనే చూడాల్సి వచ్చింది. అయినప్పటికీ ఏడు పదుల వయసులోనూ ఆయన విసుగు, విరామం లేకుండా, నిర్విరామంగా పనిచేస్తూ పార్టీని ముందుకు నడిపారు. ప్రత్యర్థుల విమర్శలను, ఆరోపణలను బలంగా తిప్పికొట్టారు. శబరిమలలో మహిళల ప్రవేశం అంశం పార్టీకి ప్రతిబంధకంగా మారకుండా అనేక జాగ్రత్తలు తీసుకున్నారు. అయిదేళ్ల పాలన కాలంలో అనేక కఠిన పరీక్షలు ఎదుర్కొన్న పినరయి విజయన్ వాటిని విజయవంతంగా అధిగమించారు. రెండేళ్ల క్రితం రాష్రాన్ని వరదలు కుదిపేశాయి. తొలి కరోనా పాజిటీవ్ కేసు వెలుగు చూసింది ఇక్కడే. ఇప్పటికీ కరోనాతో రాష్రం సతమతమవుతోంది. తన పాలన సామర్థ్యంతో ఆయన ఈ సమస్యలను పినరయి విజయన్ ఎదుర్కొన్నారు. లాక్ డౌన్ సమయంలో ఇంటింటికీ ఆహార, నిత్యావసర ప్యాకెట్లను సరఫరా చేసి ప్రజల మన్ననలు పొందారు. లక్షలాది మంది పేదలకు అండగా నిలిచారు. ప్రతి బడ్జెట్లో పింఛన్ల మొత్తం పెంచుతూ వచ్చారు. నిస్సాన్, టెక్ మహీంద్ర వంటి కంపెనీలు ఐటీ కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చాయి. ఇవన్నీ ఆయనకు ప్రజాదరణను పెంచాయి. కొన్ని ప్రతికూలాంశాలు కూడా లేకపోలేదు. బంగారం అక్రమ రవాణా కుంభకోణం ప్రభుత్వాన్ని కుదిపేసింది. ఈ కుంభకోణంలో పలువురు ప్రభుత్వ పెద్దల హస్తం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే ఈ ఆరోపణలను ప్రజలు పెద్దగా విశ్వసించినట్లు కనపడ లేదు. అందువల్లే ప్రచారంలో పినరయి విజయన్ కు ఎక్కడా వ్యతిరేకత ఎదురుకాలేదు. ఇక విపక్ష కాంగ్రెస్, భారతీయ జనతా పార్టీల తరపున రాహుల్ గాంధీ, ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా ల ప్రచారం, ఆరోపణలు ప్రజలు విశ్వసించిన పరిస్థితి లేదు. అందువల్ల విజయంపై పినరయి విజయన్, , పార్టీ శ్రేణులు ధీమాగా ఉన్నాయి.

## బీజేపీ ఓటమికి కారణాలు

కోల్ కత్తా, మే 3, :పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల పలు దశల్లో జరిగిన సాధారణ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడిన సంగతి తెలిసిందే. పశ్చిమ బెంగాల్‌లో గెలిచేందుకు బీజేపీ సర్వ శక్తులను ఒడ్డింది. ఎత్తుకు పై ఎత్తులను వేసింది. అయినప్పటికీ దీదీ ప్రభంజనం ముందు బీజేపీ నిలబడలేకపోయింది. అయితే పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో వ్యూహాలు అనుసరించినప్పటికీ బీజేపీ ఎందుకు గెలవలేకపోయింది ? ఎక్కడ బెడిసి కొట్టింది ? అనే కారణాలను ఒక్కసారి విశ్లేషిస్తే?పశ్చిమ బెంగాల్‌లో అధికార టీఎంసీ పార్టీ సీఎం అభ్యర్థిగా దీదీ ఉన్నారు. కానీ బీజేపీ సీఎం అభ్యర్థిని ప్రకటించకుండానే ఎన్నికలకు వెళ్లింది. బెంగాల్‌కు చెందిన వారే సీఎం అవుతారని బీజేపీ పెద్దలు చెప్పారు. కానీ చాలా సందర్భాల్లో సీఎం అభ్యర్థులను ప్రకటిస్తేనే పలు పార్టీలు గెలిచాయి. సీఎం అభ్యర్థి ఏ పార్టీకైనా నాయకుడిలా ఉంటాడు. అతన్ని చూసి ఓటు వేస్తారు. కానీ బెంగాల్‌లో బీజేపీ అలా చేయలేదు. ఇది బీజేపీ ఓటమికి గల కారణాల్లో ఒకటని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇక బెంగాల్‌లో ముస్లిం ఓటర్లు అందరూ టీఎంసీ వైపే నిలబడ్డారని, వారందరూ ఆ పార్టీకే ఓటు వేశారని, అందుకే టీఎంసీ అద్భుత విజయం సాధించిందని, బీజేపీ ఓటమికి గల కారణాల్లో ఇది ఒకటని అంటున్నారు. అలాగే దీదీ నందిగ్రామ్ నుంచి పోటీ చేయడం కూడా ఒక కారణం అని చెప్పవచ్చు. అక్కడ బీజేపీ నుంచి సువేందు అధికారి గట్టి పోటీ ఇస్తారని తెలుసు. ఆమె భవానిపూర్‌లో సులభంగా గెలవగలరు. అయినప్పటికీ టీఎంసీ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ధైర్యం నింపేందుకే ఆమె అక్కడి నుంచి పోటీ చేశారని తెలుస్తోంది. దీని వల్ల ఆ పార్టీ క్యాడర్ మరింత చురుగ్గా పని చేసింది. తమ పార్టీకి ఎన్నికల్లో బలం తెచ్చి పెట్టింది. ఫలితంగా టీఎంసీ విజయం సాధించింది. కనుక బీజేపీ ఓటమికి ఇది కూడా ఒక కారణమని అంటున్నారు. ఇక చివరిగా దేశంలో కోవిడ్ కేసులు పెరుగుతున్న ప్రధాని మోదీ పట్టించుకోలేదనే విమర్శ ఉంది. దీని వల్ల చాలా మంది బీజేపీకి ఓటు వేయలేదని సమాచారం. ఫలితంగా పశ్చిమ బెంగాల్‌లో దీదీ మరోసారి సీఎం అవనున్నారు. అయితే గత ఎన్నికలతో పోలిస్తే బీజేపీ ఈ ఎన్నికల్లో ఎక్కువ సీట్లను సాధించింది. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో గెలుస్తామని ఆ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మెడికల్ పరీక్షలు వాయిదా

అమరావతి: మేలో జరగాల్సిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మెడికల్ పరీక్షలు వాయిదా పడ్డాయి. కరోనా సెకండ్ వేవ్ విజృభిస్తుండడంతో పరీక్షలను వాయిదా వేసినట్టు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేర్కొంది. కొవిడ్ పరిస్థితులు, కర్ఫ్యూ కారణంగా పరీక్షలు వాయిదా వేయాలని నిర్ణయం తీసుకుంది. పరిస్థితులు చక్కబడ్డాక నిర్వహణ తేదీలు నిర్ణయిస్తామని యూనివర్సిటీ అధికారులు తెలిపారు.



## పాల ఉత్పత్తి దారులను దగా చేసిన ధూళిపాళ్ల:పాడి రైతులు ఆందోళన

పొన్నూరు, మే 03, ప్రజాపాలన ప్రతినిధి: పొన్నూరు మండలం పచలతాడిపర్రు గ్రామంలో పాల ఉత్పత్తి దారులు సంగం డెయిరీ లో జరిగిన అవకతవకల గురించి గ్రామ పాడి రైతులు సోమవారం తీవ్ర ఆందోళన జరిపారు. గత 20-25 సంవత్సరాల నుండి మా గ్రామంలో ఈ సంగం పాల కేంద్రం ద్వారా మా పాడి రైతులకు ఒరిగింది ఏమీ లేదని, ధూళిపాళ్ల నరేంద్ర తమ టిడిపి ప్రభుత్వంలో అధికారాన్ని అడ్డం పెట్టుకొని మా పాల ఉత్పత్తి దారుల శ్రమను, మా రక్తాన్ని పీల్చుకొని మమ్మల్ని అడ్డంగా దోపిడీ చేసి అక్రమార్జన రూపంలో కూడ పెట్టుకున్నారని విమర్శించారు. ఆయన సామాజిక వర్గం వారు మాత్రమే అధికారం పెత్తనం చెలాయిస్తూ మమ్మల్ని ఇబ్బంది పెట్టిన విషయం అందరికీ తెలుసునన్నారు. అంతేకాక మా గ్రామంలో పాలకేంద్రం ప్రెసిడెంట్ గా ఎలక్షన్ నిర్వహించ డానికి ధైర్యం చేయలేక పోయామన్నారు. ఇప్పటిదాకా తమ అధికారాన్ని అడ్డం పెట్టి నరేంద్ర తన అనుయాయులకు మాత్రమే పట్టం కట్టి మమ్మల్ని తోలుబొమ్మలు లాగా ఆడించారని నిరసన తెలిపారు.

ఈమధ్య పాల కేంద్రం దగ్గర పోలీసు వారి అనుమతి లేకుండా ఒక టెంట్ వేసి 10 మంది జనాలును పోగుచేసి నిజమైన పాడి రైతులు లాగా ఊక దంపుడు ఉపన్యాసాలు చేస్తూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ని, ఎమ్మెల్యే కిలారి రోశయ్య ని విమర్శించటం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పాల ఉత్పత్తి దారులపై టీడీపీ నాయకులు పెత్తనం చలాయించి అసలైన పాడి రైతులను బొమ్మలను చేసి నిలబెట్టారన్నారు. పాలకు తమకు తక్కువ రేటు ఇచ్చి గ్రామ ప్రజలకు అధిక రేట్లకు అమ్ముకోవడం టీడీపీ నాయకులకు పరిపాటిగా మారిందన్నారు. త్వరలో అమూల్ సంస్థ ద్వారా లీటర్ కు రూ 5 ల నుండి 10 రూ 10 ల వరకు పాల లాభాలను పెంచి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.



## మాటలు కోటలు దాటుతున్నాయ్....

విజయవాడ, మే 3, :ఏ సినిమా హిట్ కావాలన్నా కూడా కేవలం పంచ్ డైలాగులు ఉంటే సరిపోదు, యాక్షన్ పార్ట్ కూడా గట్టిగా దట్టించాలి. అపుడే మాస్ కి పూనకాలు వస్తాయి. అది పొలిటికల్ సినిమా అయితే వీర లెవెల్ లో యాక్షన్ సీన్లు ఉండాలి. టీడీపీ భావి వారసుడు లోకేష్ విషయానికి వస్తే ఈ మధ్యన బాగానే డైలాగులు వదులుతున్నాడు. జగన్ రెడ్డీ అంటూ దీర్ఘాలు తీస్తూ సెటైర్లు వేస్తున్నాడు. వైసీపీ సర్కార్ కి డెడ్ లైన్లూ పెడుతున్నాడు. వార్నింగులు ఇస్తూ ఎమోషన్ సీన్లు పండిస్తున్నాడు. కానీ మ్యాటరేంటి అంటే అవన్నీ జూమ్ యాప్ దగ్గరే ఆగిపోతున్నాయి. అమరావతి రాజధానిని మూడుగా చేస్తానని జగన్ సర్కార్ అన్నపుడు లోకేష్ ఎలాంటి పోరాటం చేయాలి. తన తండ్రి చంద్రబాబు కలల రాజధాని ఏవీ కాకుండా పోతూంటే చినబాబు ఏ రేంజిలో ఊగిపోవాలి. తమ ప్రభుత్వాన్ని నమ్మి రైతులు భూములు ఇచ్చినపుడు వారి పక్షాన నిలిచి ఎంతలా అగ్గి రాజేయాలి. అక్కడే చినబాబు తేలిపోయాడు అంటున్నారు. ఇక తమ పార్టీ నేతలను వరసపెట్టి అరెస్టులు చేస్తూంటే కూడా ట్విట్టర్ లో ట్వీటడం తప్ప కార్యక్షేత్రంలోకి లోకేష్ రాలేదు అన్న విమర్శలు అయితే సొంత పార్టీలోనే ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే గత రెండేళ్ళల్లోనూ వైసీపీ సర్కార్ కి ఎదురు నిలిచి దూకుడుగా చేసిన ఉద్యమం ఏదైనా ఉందా అంటే చినబాబు ఫ్యాన్స్ ఏమని బదులిస్తారో. జగన్ ప్రభుత్వం ఫలానా తప్పు చేస్తోంది అని ట్వీట్ చేయడం వేరు, జూమ్ యాప్ లో స్పీచులివ్వడం వేరు. అదే బాధిత జనానికి భరోసాను ఇస్తూ కదం తొక్కడం వేరు. అధికార పార్టీ హడలెత్తేలా రాజకీయ పోరాటాలు చేస్తేనే ఏ నేత అయినా హైలెట్ అవుతారు జనంలోనూ సానుభూతి వస్తుంది. కరోనాకు ముందు చంద్రబాబు ఇసుక మీద పోరాటం చేశారు, మరి కొన్ని సమస్యల మీద వీధుల్లోకి వచ్చారు. ఇపుడు ఆయన రాకపోతే ఆ బాధ్యత భావి నేతగా భాసిల్లుతున్న లోకేష్ తీసుకోవాలి కదా అన్న చర్చ అయితే వస్తోంది. లోకేష్ జగన్ కి చేస్తున్న హెచ్చరికలు భారీ డైలాగులు అన్నీ కూడా ఆయన ఇంటి గడప దాటడంలేదనే కామెంట్స్ కూడా ఉన్నాయి. ఎక్కడో పొరుగు రాష్ట్రంలో కూర్చుని రాళ్ళేస్తే పట్టించుకుంటామా అని వైసీపీ నేతలు లైట్ గా తీసుకుంటున్నారు. చినబాబు అయినా అమరావతిలో కాపురం ఉంటూ సర్కార్ మీద గొంతొత్తి మాట్లాడితే ఆ కిక్కే వేరుగా ఉంటుంది కదా అన్న మాట కూడా ఉంది. ఎంతసేపూ లేస్తే మనిషిని కానూ అంటూ గర్జించడం వల్ల పరువు పోవడం తప్ప ఉపయోగం ఏమైనా ఉందా చిన బాబూ అన్నదే సొంత పార్టీ నేతల గోల. డెడ్ లైన్లు పెట్టడం కాదు, ఆ తరువాత ఏం చేయాలో యాక్షన్ ప్లాన్ రెడీ చేసుకున్నాకే నోరు విప్పాలి. లేకపోతే ఉడత ఊపులకు జగన్ సర్కార్ భయపడుతుందా. పైగా అక్కడ ఉన్నది జగన్. మరి లోకేష్ సినిమాలో డైలాగులు అదిరిపోతున్నాయి. ఇక యాక్షన్ పార్ట్ ఎపుడు అన్నదే తమ్ముళ్ళ సూటి ప్రశ్న

## బొక్క బొర్లా పడ్డ బీజేపీ

తిరుపతి, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:భారతీయ జనతా పార్టీ ఆశలు ఫలించలేదు. తిరుపతి ఉప ఎన్నికల్లో ప్రజలు దానికి గట్టి షాక్ ఇచ్చారు. అసలు పోటీ లోకి కూడా పరిగణనలోకి తీసుకోనట్లే కన్పించింది. ఆర్భాటం తప్ప బీజేపీకి జనాల్లో విషయం లేదన్నది తిరుపతి ఉప ఎన్నికల ఫలితాల్లో స్పష్టమయింది. ఇంత దారుణ ఫలితాలు వస్తాయని ఆ పార్టీ నేతలు కూడా ఊహించి ఉండరు. కేంద్ర ప్రభుత్వం వైఖరి తిరుపతి ఉప ఎన్నిపై ప్రభావం చూపిందనే చెప్పాలి. జనసేనతో కలసి పోటీ చేయడంతో తాము ప్రభావం చూపగలమని భావించారు. తిరుపతి ఉప ఎన్నికలో అభ్యర్థిగా ఆచితూచి అన్నీ లెక్కలు వేసి మాజీ ఐఏఎస్ అధికారి రత్న ప్రభను నిర్ణయించారు. ఆమె ఎంపిక కరెక్టే. అందులో ఏమాత్రం సందేహం లేదు. కానీ రత్న ప్రభ వ్యక్తిత్వం, ఆమె ఇమేజ్ కంటే బీజేపీ పై వ్యతిరేకత ఎక్కువగా పనిచేసిందనే చెప్పాలి. ఏడు నియోజకవర్గాల్లో ఎక్కడా బీజేపీ ప్రభావం చూపలేకపోయింది. హిందుత్వ నినాదాన్ని భుజాన వేసుకుని, తిరుపతి వైసీపీ అభ్యర్థి గురమూర్తి మతం, కులంపైనా, తిరుమలలో అన్యమత ప్రచారం జరుగుతుందని ఎంత యాగీ చేసినా ప్రజలు ఆ వైపు చూడలేదనే చెప్పాలి. ఇక్కడ ఒక విషయం అర్థమయింది ఏమిటంటే జనసేన ఓట్లు కూడా బీజేపీకి పడలేదు. జనసేన క్యాడర్ మొత్తం టీడీపీకే ఓట్లు వేసినట్లు స్పష్టంగా కనపడుతుంది. పవన్ కల్యాణ్ స్వయంగా వచ్చి ప్రచారం చేసినా తనకున్న ప్రధానమైన ఓటు బ్యాంకును బీజేపీ వైపు మరల్చుకోలేకపోయారు. ప్రధానంగా బలిజ సామాజికవర్గం ఓట్లు బీజేపీ అభ్యర్థికి పడలేదు. జనసేన అధినేత, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు స్వయంగా అదే సామాజికవర్గమయినా వారు టీడీపీ వైపు చూశారని చెప్పాలి. అందుకే కనీస ఓట్లను కూడా సాధించలేకపోయింది. దీనికి కారణం తిరుపతి ఉప ఎన్నికలో తాము పోటీ చేయడానికి జనసేన అక్కడ ప్రయత్నించింది. కానీ తొలి నుంచి జనసేన పోటీకి బీజేపీ నేతలు అడ్డుతగిలారు. పవన్ కల్యాణ్ తో చర్చించక ముందే తామే పోటీ చేస్తామని ప్రకటించడం వంటివి జనసేన పార్టీ క్యాడర్ కు ఆగ్రహాన్ని తెప్పించాయంటున్నారు. అందుకే బీజేపీకి తిరుపతి ఉప ఎన్నికలో దారుణమైన ఓటమిని చూడాల్సి వస్తుంది. టీడీపీని దాటి సెకండ్ ప్లేస్ కు వస్తామని భావించిన ఆ నేతలు కాంగ్రెస్ ను మాత్రం వెనక్కు నెట్టగలిగారు. వైఎస్సార్‌సీపీ మెజార్టీ 2 లక్షల 25 వేలు దాటింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమైనప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గురుమూర్తి ఆధిక్యంలో దూసుకెళు‌తున్నారు. పోస్ట్ బ్యాలెట్ల నుంచి.. సాధారణ ఓట్ల లెక్కింపులోనూ వైఎస్సార్‌సీపీ హవా కొనసాగిస్తోంది. ఇప్పటివరకు 2,25,773 ఓట్ల ఆధిక్యంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి గురుమూర్తి దూసుకెళ్తున్నారు. వైఎస్సార్‌సీపీ- 4,61,366(57 శాతంటీడీపీ- 2,55,271 (31.5 శాతం)బీజేపీ-43,317 (5.4 శాతం)కాంగ్రెస్- 7,233(0.9 శాతం)సీపీఎం- 4,232 (0.6 శాతం)ఇతరులు- 26,316 (3.3 శాతం)నోటా-11,509 (1.4 శాతం)అంతే తప్ప తిరుపతిలో బీజేపీ సాధించిందేమీ లేదు?

బీజేపీపై సోషల్ మీడియాలో సెటైర్లు

తిరుపతి ఉప ఎన్నికలో వైఎస్సార్‌సీపీ దూసుకెళ్లింది.. భారీ మెజార్టీని దక్కించుకుంది. మొదటి రౌండ్ నుంచి గురుమూర్తి ఆధిక్యంలో కొనసాగారు. టీడీపీకి రెండో స్థానంలో నిలిచింది.. బీజేపీకి మూడో స్థానంలో ఉంది. తిరుతిపై భారీగా ఆశలు పెట్టుకున్న బీజేపీ-జనసేన ఉమ్మడి అభ్యర్థి రత్నప్రభకు పరాభవం తప్పలేదు. ఒక్క రౌండ్‌లో కూడా ఆ పార్టీకి ఆధిక్యం కనబడలేదు.. ఆమెకు నామమాత్రపు ఓట్లు మాత్రమే దక్కాయి. ఇరు పార్టీల కార్యకర్తలు ఈ ఫలితంతో తీవ్ర నిరుత్సాహంలో ఉన్నారనే చెప్పాలి. ఎలాగైనా సత్తా చాటాలనుకున్న బీజేపీకి నిరాశ తప్పలేదు. తిరుపతి ఉప ఎన్నికల ఫలితాలు, బీజేపీకి పరాభవంపై సోషల్ మీడియాలో సెటైర్లు పేలుతున్నాయి. కమల దళానికి ఈసారి కొంత ఊరట లభించిందని నెటిజన్లు, వైఎస్సార్‌సీపీ, టీడీపీ కార్యకర్తలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. నోటా కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయంటున్నారు.. అది కూడా పవన్ కళ్యాణ్ పుణ్యమే అంటూ కొత్త లాజిక్ తెరపైకి తెస్తున్నారు. జనసేన పార్టీతో కలిసి పోటీ చేయకపోయుంటే ఆ మాత్రం కూడా ఓట్లు వచ్చేవి కాదంటున్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల లాజిక్‌ను తెరపైకి తెస్తున్నారు. 2019 ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థికి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. అప్పుడు నోటాకు 25,781 ఓట్లు వస్తే.. బీజేపీ అభ్యర్థి బొమ్మి శ్రీహరి రావుకు 16,125 ఓట్లు మాత్రమే వచ్చాయి. జనసేనతో పొత్తు పెట్టుకున్న బీఎస్పీకి 20,971 ఓట్లు వచ్చాయి. అందుకే ఈసారి బీజేపీకి నోటా కంటే ఎక్కువ ఓట్లు వచ్చాయంటూ పరోక్షంగా ట్వీట్‌లు చేస్తున్నారు. ఏపీ బీజేపీ కూడా తిరుపతిలో గెలుస్తామనే ధీమాను వ్యక్తం చేసింది.. కానీ ఫలితం మాత్రం ఆ పార్టీకి పెద్ద షాక్ ఇచ్చింది. అయితే బీజేపీ, టీడీపీలు మాత్రం అధికార పార్టీ అక్రమాలు చేసిందని ఆరోపిస్తున్నాయి. ఈ ఫలితాలపై జనసేన, బీజేపీలు ఎలా స్పందిస్తాయన్నది చూడాలి

## రఘురాముడి వెనుక సైకిలా....కమలమా...?

న్యూఢిల్లీ, మే 3, :వైసీపీ రెబల్ ఎంపీ.. రఘురామ కృష్ణంరాజు వ్యవహారం మరింత ముదిరింది. ఏకంగా ఆయన వైసీపీ అధినేత, సీఎం, తనకు గత ఎన్నికల్లో టికెట్ ఇచ్చిన జగన్‌నే బద్నాం చేసేందుకు.. ప్రయత్నించడం. ఇప్పుడు ఏకంగా ఆయన బెయిల్ రద్దు కోరుతూ.. సీబీఐ కోర్టులో పిటిషన్ వేయడం వంటి పరిణామాలు వైసీపీలో చాలా హాట్ టాపిక్‌గా మారాయి. ఇప్పటి వరకు అంతో ఇంతో చూసీ చూడనట్టు వ్యవహరించిన వైసీపీ నేతలు కూడా ఇప్పుడు ఎంపీ రఘురామ కృష్ణంరాజుపై నిప్పులు చెరుగుతున్నారు. ఏకులా వచ్చి మేకయ్యాడంటూ.. కొందరు కారాలు మిరియాలు నూరుతున్నారు. ఈ క్రమంలో వైసీపీ అధిష్టానం కూడా రఘురామ కృష్ణంరాజు వెనుకాల ఎవరు ఉన్నారు? అనే విషయాన్ని నిశితంగా పరిశీలిస్తోంది. వాస్తవానికి ఇప్పటి వరకు రఘురామ కృష్ణంరాజు వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు ఉన్నాడని భావిస్తూ వచ్చిన వైసీపీ నాయకులు ఇటీవల తిరుపతి పార్లమెంటు ఉప పోరు సందర్భంగా .. మేం గెలిస్తే.. మీ(టీడీపీ) ఎంపీలతో పాటు మీ కనుసన్నల్లో మెలుగుతున్న రఘురామ కృష్ణంరాజుతో కూడా రిజైన్ చేయించాలి! అని సవాల్ విసిరారు. అంటే.. ఇప్పటి వరకు వైసీపీ నేతలు.. రఘు వెనుక టీడీపీ నేతలు ఉన్నారని.. వారే ఆయనను ఆడిస్తున్నారని.. వారి అండ చూసుకునే రెచ్చిపోతున్నాడని అనుకున్నారు. కానీ, ఇప్పుడు పరిణామాలు మారిపోయాయి. రఘురామ కృష్ణంరాజు వెనుక.. కేంద్రంలో చక్రం తిప్పుతున్న పార్టీ ఉందనేది వైసీపీ నేతలు దృఢంగా నమ్ముతున్నారు. ఎందుకంటే..



బెయిల్ రద్దు చేయించే సాహసం.. టీడీపీ అధినేత చంద్రబాబు ఎప్పటికీ చేయరు. అంతేకాదు.. ఇదే కనుక జరిగితే.. తనపైనే అపవాదు వస్తుందని.. పార్టీ కూడా ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొంటుందని బాబుకు ఒక అంచనా ఉంది. ఏదైనా ఉంటే.. విమర్శలతో సరిపెడతారు కానీ.. బెయిల్ రద్దు వరకు విషయాన్ని లాగే సాహసం మాత్రం రఘురామ కృష్ణంరాజుచేయడని వైసీపీ నేతలు గట్టిగా నమ్ముతున్నారు. కేంద్రంలోని బీజేపీకి మాత్రం ఇక్కడ బలం ఉన్నా లేకుండా.. బలమైన పార్టీగా ఉన్న వైసీపీని డైల్యూట్ చేసేందుకు రఘురామ కృష్ణంరాజును వాడుకుంటుందంటున్నారు. బలమైన నాయకుడిగా ఉన్న జగన్‌ను తప్పించడమే పరమావధి. గతంలో తమిళనాడులోనూ ఇలాంటి ప్రయోగమే చేసి.. ఒక రాజకీయ అస్థిరతను తెచ్చేందుకు ప్రయత్నించింది. ఇప్పుడు ఏపీలోనూ జగన్ కనుక బెయిల్ రద్దయి.. సీఎం పదవి కోల్పోతే.. రాజకీయ అస్థిరత ఏర్పడి.. తమకు అవకాశం ఉంటే పుంజుకోవడం లేదా.. ఏపార్టీని బలంగా ఎదగనివ్వకుండా చేయడం అనే ద్విసూత్ర ప్రాతిపదికన బీజేపీ ఆడిస్తున్నట్టు వైసీపీ నేతలు గుసగుసలాడుతున్నారు. రఘురామ కృష్ణంరాజు తమకు ఎదురుతిరిగాడని, ఆయన ఎంపీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని పార్టీ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేసినా.. ఇప్పటి వరకు పట్టించుకోలేదు. పైగా ఎంపీ రఘురామ కృష్ణంరాజు కోరినవెంటనే వై కేటగిరీ భద్రత కల్పించారు. ఈ పరిణామాలు గమనిస్తే.. బీజేపీ పైకి చేతులు కలుపుతున్నట్టు కనిపిస్తానే.. తెరవెనుక చేయాల్సింది చేస్తోందని.. వైసీపీ నేతలు భావిస్తున్నారు. మరి ఈ పరిణామం.. ఎంత దూరం వెళ్తుందో చూడాలి.

## రాజకీయ ఉపాధి పథకంలో కింగ్

నెల్లూరు, మే 03, ప్రజాపాలన ప్రతినిధి:రాజకీయాల్లో ఉన్న వారికి పని ఉండదా అంటే ఉంటుంది. కళ్ళు పెట్టి చూస్తే చాలానే కనిపిస్తుంది. అసలు భారతదేశం లాంటి చోట్ల గజానికి డజను సమస్యలు పోగై ఉంటాయి. వాటిని పట్టించుకుని పోరాడవచ్చు. కానీ అన్ని సమస్యలూ హైలెట్ కావు. జనాల అటెన్షన్ లోకి వెళ్లవు, ఎక్కడైతే అధికార పార్టీ ఇరుకున పడుతుందో వాటిని పట్టుకుని గట్టిగా వేలాడితే ఆ పొలిటికల్ గెయిన్ చాలానే వస్తుంది. ఢీ అంటే ఢీ అన్న పాలిటిక్స్ ఉన్న చోట ఇది మరింత ఎక్కువగా వర్కౌట్ అవుతుంది. ఏపీలో చూసుకుంటే టీడీపీ వైసీపీల మధ్య నిత్యాగ్నిహోత్రం అలా రగులుతూనే ఉంటుంది. ఇక జగన్ , చంద్రబాబుల మధ్య పచ్చగడ్డిని పెట్టినా అగ్గిపుల్ల కూడా అక్కర లేకుండానే భగ్గుమంటుంది. జగన్ విషయంలో అదే పెద్ద సమస్య. తాను పట్టిన కాళ్ళకు మూడే కాళ్ళు అనే రకం. ఆయన అనుకున్నది జరిగిపోవాలంటారు. ఏడాది పాటు నిమ్మగడ్డ రమేష్ కుమార్ తో తెగేదాకా లాగిన ఎపిసోడ్ చూసిన వారికి జగన్ అంటే పూర్తిగా తెలిసివచ్చింది. ఇక కాదు అంటే అవును అనే విపక్ష రాజకీయ ఏపీలో ఉండగా జగన్ ది ఎపుడూ వన్ సైడ్ పాలిటిక్స్ గానే ఉంటుంది. ఆయన ప్రతీ సారి అడ్డంగా దొరికిపోతూంటారు. దాని వల్ల విపక్షాలకు అజెండా ఆయనే చక్కగా అందిస్తారు. ఇంటర్, టెన్త్ పరీక్షల విషయంలో జగన్ చేస్తోంది మంచి అనుకుంటున్నారు. కానీ అక్కడ విద్యార్థుల తల్లిదండ్రుల మూడ్ ని ఆయన పట్టించుకోవడంలేదు అన్న విమర్శ అయితే ఉంది. ఏపీలో అసలు కరోనా ఎలా విస్తరించింది అన్నది అందరికీ తెలిసిందే. వైసీపీ లోకల్ బాడీ ఎన్నికలకు వద్దు అంటే విపక్షాలు కావాలంటూ కోర్టు మెట్లు ఎక్కాయి. ఇక నాటి ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్ అయితే సరేసరి. మొత్తానికి అంతా కలసి జగన్ వద్దన్నాడు అన్న ఒకే ఒక్క దాన్ని పట్టుకుని ఎన్నికలు పెట్టించారు. దాంతోనే ఏపీలో కరోనా వ్యాపించింది అన్నది అంతా ఒప్పుకుంటారు. ఇక తిరుపతి ఉప ఎన్నికల్లో తండ్రీ కొడుకులు టీడీపీ తరఫున ఏకంగా పక్షం రోజుల పాటు కలియతిరిగేసినపుడు కూడా కరోనా గుర్తుకురాలేదు. ఇపుడు ఏపీలో పరీక్షలు నిర్వహిస్తామంటే మాత్రం కరోనా పేరిట రాజకీయమాడుతున్నారు. సరే రోజురోజుకూ కరోనా పెరుగుతోంది కాబట్టి జగన్ కూడా తగ్గి ఉండాల్సింది అన్న మాట అయితే ఉంది. కానీ జగమొండి జగన్ కాబట్టే విపక్షాలు వేంత బాగా దొరుకుతోంది. తిరుపతి ఉప ఎన్నిక తరువాత ఆవురావురుమని ఉన్న వారికి ఇపుడు కొత్త ఆయుధం దొరికింది. పైగా ఏపీలో జగన్ విధానాల వల్లనే కరోనా ఎక్కువ అవుతోంది అని బురద కూడా జల్లేస్తున్నారు. ఎక్కడో అమెరికాలో ఉండే ప్రజా శాంతి ప్రెసిడెంట్ పాల్ కూడా విశాఖలో దీక్ష చేసేలా చేస్తున్నారు అంటే జగన్ ఏ ఒక్క విపక్షాన్ని వదలడంలేదు. తనదైన పోకడలతో వారికి చక్కగా అస్త్రాలు అందిస్తున్నారు అనుకోవాలి. వామపక్షాలు, బీజేపీ, ఆఖరుకు కరోనా బారిన పడి కోలుకుని రెస్ట్ తీసుకుంటున్న జనసేనాని కూడా జగన్ మీద లేఖాస్త్రాలు సంధించడానికి సరిపడే రాజకీయ సరుకులను జగన్ ఏదో ఒకటి తెచ్చి మరీ ఇస్తున్నారు అనుకోవాలి. సరే దీని వల్ల వారు పెరుగుతున్నారా జగన్ తగ్గుతున్నారా అన్నది చర్చ కాదు కానీ ప్రతీ రోజూ ఏదో ఒక తలనొప్పి ఉంటే పాలకులకు ఎలా తోస్తోంది అన్న మాట అయితే ఉంది. ఏది ఏమైనా విపక్షానికి సమస్యలు కావాలి. కానీ వారికి శ్రమ లేకుండా జగన్ అందిస్తున్నా ఆయుధాలు ఒక్కోటీ ఏరుకుంటే రేపటి రోజున వారే బలంగా దూసుకువస్తారా అన్నదే ఇక్కడ డౌట్. ఇక ఉపాధి హామీ పథకం మాదిరిగా రాజకీయ నాయకుల చేతికి, నోటికీ పని మాత్రం జగన్ బాగా ఇస్తున్నాడు అన్నది మాత్రం నిజం





# ఈ అక్కినేని హీరోకు దారేది..?



టాలీవుడ్ హీరో అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం విక్రమ్ కుమార్ దర్శకత్వంలో థాంక్యూ అనే సినిమా చేస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్నటువంటి ఈ సినిమా షూటింగ్ షెడ్యూల్ ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. నిజానికి మేకర్స్ సినిమా షూటింగ్ లొకేషన్స్ కోసం వివిధ దేశాలను పరిశీలించారు కానీ ఏది సాధ్యం కాలేదు. ఎందుకంటే ప్రస్తుతం ప్రపంచ దేశాలను కరోనా మహమ్మారి వణికిస్తుండటం వలన ఇండియా నుండి అన్ని దేశాలకు విమానయాణం బంద్ అయిపోయింది. ఆయా దేశాలు ప్రస్తుతం ఇండియా నుండి ఫ్లైట్ సర్వీస్ నిలిపేసాయి. అందుకే మళ్లీ ఆలోచనలో పడ్డారు మేకర్స్. ఈ థాంక్యూ సినిమాను ఇటీవలే వకీల్ సాబ్ తో బ్లాక్ బస్టర్ అందుకున్న దిల్ రాజు నిర్మిస్తున్నాడు. ఈ సినిమా విషయం డైరెక్టర్ విక్రమ్ ప్రణాళికలు అన్నికూడా ఫెయిల్ అవుతున్నాయి. ఎందుకంటే ఓవైపు దేశంలో కరోనా విలయతాండవం చేస్తోంది. మరోవైపు ఈ చిత్రబృందం షూటింగ్ కోసం ఉబలాటపడటం పై సోషల్ మీడియాలో వ్యతిరేకత వినిపిస్తుంది. ప్రస్తుతం బడా స్టార్స్ కూడా షూటింగ్స్ ఆపేసి ఇళ్లకు చేరుకున్నారు. అలాగే థియేటర్స్ కూడా ఎప్పుడు మొదలవుతాయో తెలియదు. నిజానికి విదేశాలకు వెళ్ళడానికి ఆస్కారం లేదు అలాగే ఇండియాలోనే షూట్ చేయడానికి అవకాశం లేదు. అంతటా కేవలం కరోనా మరణాలు మాత్రమే వినిపిస్తున్నాయి. కానీ ఎలాగైనా థాంక్యూ మూవీ కంప్లీట్ చేయాలనే ఆలోచనతో డైరెక్టర్ – నిర్మాత వేరే దేశాలను సంప్రదిస్తున్నారట. మొత్తానికి థాంక్యూ సినిమాకు మొదటినుండి అడ్డంకులు ఏర్పడుతూనే ఉన్నాయి. అయితే నాగచైతన్య ఆల్రెడీ లవ్ స్టోరీ అనే సినిమాను విడుదలకు సిద్ధం చేసాడు. కానీ గతేడాది కాలంగా లవ్ స్టోరీ కరోనా మహమ్మారి కారణంగా వాయిదా పడుతూనే ఉంది. సెన్సిబుల్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో నాగచైతన్య సరసన సాయిపల్లవి నటించింది. చూడాలి మరి థాంక్యూ మూవీ షూటింగ్ కి దారేది.. అంటూ మేకర్స్ వెయిట్ చేస్తున్నారు. చూడాలి మరి త్వరలో గుడ్ న్యూస్ చెబుతారేమో!

## ఇంటరెస్టింగ్ 'టైటిల్'తో నందమూరి హీరో..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో నందమూరి ఫ్యామిలీ హీరోలు అందరూ కూడా మంచి ఇంపాక్ట్ క్రియేట్ చేసినవారే. ఇప్పటికి హీరోలుగా నందమూరి వారసులు కంటిన్యూ అవుతున్నారు. ప్రస్తుతం నందమూరి బాలయ్య యంగ్ టైగర్ ఎన్టీఆర్ సక్సెస్ ఫుల్ హీరోలుగా కొనసాగుతున్నారు. కానీ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాత్రం కొన్నేళ్లుగా స్ట్రగుల్ అవుతూనే ఉన్నాడు. పటాస్ సినిమా తర్వాత 118 లాంటి హిట్ అందుకున్నాడు కళ్యాణ్ రామ్. ఆ హిట్ పడి కూడా రెండేళ్లు గడిచింది. గతేడాది ఎంతమంచివాడవురా అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు కానీ ఆ సినిమా ఆశించిన ఫలితం ఇవ్వలేదు. ప్రస్తుతం కళ్యాణ్ రామ్ చేతిలో సినిమాలు ఉన్నాయి. కానీ అన్ని కూడా షూటింగ్ దశలోనే ఉన్నాయి. ఇప్పుడు హిట్టు పడాల్సిందే అనే పరిస్థితి ఏర్పడింది. ఈ లాక్డౌన్ సమయంలో చాలా స్క్రిప్టులు విని పలు సినిమాలకు పచ్చజెండా ఊపినట్లు తెలుస్తుంది. ఇప్పటికే పలు సినిమాలు లైన్ లో ఉన్నాయి. ప్రస్తుతం కళ్యాణ్ రామ్ – రాజేంద్ర దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. స్టార్ ప్రొడక్షన్ హౌస్ మైత్రి మూవీస్ వారు నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిపాత్రాభినయం చేయనున్నట్లు టాక్ నడుస్తుంది. కానీ ఈ తాజాగా ఈ సినిమా టైటిల్ గురించి ఓ వార్త వైరల్ అవుతోంది. అదేంటంటే.. పూర్తి ఫన్ అండ్ యాక్షన్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ మూవీకి మేకర్స్ 'ఏమిగోస్' అనే టైటిల్ పరిశీలిస్తున్నట్లు సమాచారం. వినడానికి డిఫరెంట్ గా ఉంది కానీ సినిమాకు బాగా సూట్ అవుతుందని అనుకుంటున్నారట. మరి అసలు విషయం తెలియాలంటే కొంతకాలం వెయిట్ చేయాల్సిందే. మరి ఈ సినిమాతో అయినా కళ్యాణ్ రామ్ హిట్ అందుకుంటాడేమో చూడాలి. అలాగే హీరోగానే కాకుండా కళ్యాణ్ రామ్.. త్వరలో ఎన్టీఆర్ – కొరటాల శివ సినిమాకు నిర్మాతగా కూడా మారనున్నాడు.

## టాలీవుడ్ స్టార్స్ అందరి నోటా ఒకటే మాట..!



టాలీవుడ్ ఇండస్ట్రీలో ప్రస్తుతం సంగీత దర్శకుల గురించి చర్చలు జరుగుతున్నాయి. కొన్నేళ్లుగా టాలీవుడ్ ఇండస్ట్రీలో స్టార్ మ్యూజిక్ డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు దేవిశ్రీ ప్రసాద్ – తమన్. కానీ రోజులు మారుతున్నా కొద్దీ సంగీతప్రియుల అభిరుచులు కూడా మారుతున్నాయి. క్లాస్ మాస్ అనే తేడా లేకుండా అందరిని స్వాగతిస్తున్నారు. కానీ ఒకరిద్దరికే బాగా కనెక్ట్ అవుతున్నారు. ప్రస్తుతం టాలీవుడ్ సంగీతప్రియులు మొత్తం తమన్ సంగీతానికి అట్రాక్ట్ అయిపోయారు. ఎందుకంటే ఇప్పుడు తమన్ సంగీతం అందిస్తున్నాడు అంటే చాలు.. సినిమా మినిమం హిట్ అన్నట్లుగా పరిస్థితి నెలకొంది. అందుకే స్టార్ హీరోస్ నుండి యంగ్ హీరోస్ వరకు అందరికి తమన్ పేరు ఫస్ట్ ఛాయస్ అయింది. ఈ మధ్యకాలంలో తమన్ సంగీతం అందించిన సినిమాలు ఓ రేంజిలో బాక్సాఫీస్ షేక్ చేస్తున్నాయి. కథాకథనాలు పరంగా సినిమాలు ఎలా ఉన్నా తమన్ మ్యూజిక్ మాత్రం ఖచ్చితంగా హిట్ అవుతుంది. అందుకే ప్రస్తుతం స్టార్ హీరోల సినిమాలన్ని తమన్ చేతిలో ఉన్నాయి. ఇప్పుడు జనాల టేస్ట్ కు తగ్గట్టుగా పాటలతో పాటు బాక్గ్రౌండ్ మ్యూజిక్ స్పెషలిస్ట్ అనిపించుకుంటున్నాడు తమన్. ఇటీవలే పవన్ కళ్యాణ్ నటించిన 'వకీల్ సాబ్' మూవీని సాంగ్స్ – బాక్గ్రౌండ్ తో ఎలా ఎలివేట్ చేసాడో తెలిసిందే. అయితే తాజాగా మహేష్ బాబు – త్రివిక్రమ్ కాంబినేషన్ లో మరో సినిమా ఓకే అయింది. హారిక అండ్ హాసిని బ్యానర్ వారు నిర్మించనున్న ఈ సినిమాను కన్ఫర్మ్ చేస్తూ మేకర్స్ ఇటీవలే మ్యూజిక్ తమన్ అని పేరు రివీల్ చేశారు. ఈ విషయం తెలిసి మహేష్ ఫ్యాన్స్ ఓ రేంజిలో ఖుషీ అవుతున్నారు. అలాగే ప్రస్తుతం మహేష్ నటిస్తున్న 'సర్కారు వారి పాట' మూవీకి కూడా తమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే బాలయ్య అఖండ నాని టక్ జగదీష్ లైన్ లో ఉన్నాయి. త్రివిక్రమ్ తో సినిమా మహేష్ – తమన్ కాంబినేషన్ లో 5వ మూవీ. చూడాలి మరి ఈ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ పై పుకార్లు మాయం అవుతాయేమో!

# ఎన్టీఆర్ తో తలపడే విలన్ గా అరవింద్ స్వామి?




కొరటాల శివ ప్రస్తుతం 'ఆచార్య' సినిమాకి సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నారు. ఓ పది పదిహేను రోజులు పాటు చిత్రీకరణ జరిపితే షూటింగు పార్టు మొత్తం పూర్తవుతుందట. కరోనా ఉధృతి కాస్త తగ్గగానే చకచకా ఆ వర్క్ ను పూర్తి చేయాలనే ఉద్దేశంతో కొరటాల ఉన్నారని చెబుతున్నారు. ఈ సినిమా తరువాత ఆయన ఎన్టీఆర్ తో కలిసి సెట్స్ పైకి వెళ్లనున్నారు. విడుదల తేదీతో సహా ఈ ప్రాజెక్టును అధికారికంగా వెల్లడించారు కూడా. ఓ వైపు నుంచి ఈ స్క్రిప్ట్ కి సంబంధించిన కసరత్తు నడుస్తూనే ఉందని అంటున్నారు. ఈ కథ రాజకీయాలను టచ్ చేస్తూ సాగుతుందనీ .. స్టూడెంట్ లీడర్ గా ఎన్టీఆర్ కనిపించనున్నాడనే టాక్ వినిపిస్తోంది. ఈ కాంబినేషన్లో సినిమా అనేసరికి అంతా కూడా విలన్ పాత్రను ఎవరు చేస్తారా? అనే ఆసక్తిని కనబరుస్తున్నారు. ఎందుకంటే విలన్ పాత్రలను కొరటాల డిజైన్ చేసే తీరు చాలా కొత్తగా ఉంటుంది. ఆయన సినిమాల్లో విలన్ అరిచి గొడవ చేయడు .. చాలా నీట్ గా .. డీసెంట్ గా తన పనులను చక్కబెడుతూ ఉంటాడు. ఎన్టీఆర్ సినిమాలోను విలన్ రోల్ ఇదే తరహాలో కనిపిస్తుందని అంటున్నారు. ఈ సినిమాలో విలన్ పాత్ర చాలా పవర్ఫుల్ ఉంటుందట .. అదే సమయంలో ఆ పాత్ర పన్నే వ్యూహాలు .. దెబ్బతీసే విధానం వెరైటీగా ఉంటాయట. అందువలన విలన్ పాత్రలకు చాలామంది ఆర్టిస్టుల పేర్లను పరిశీలించిన కొరటాల అరవిందస్వామి అయితే కరెక్టుగా ఉంటాడనే అభిప్రాయానికి వచ్చినట్టుగా చెప్పుకుంటున్నారు. 'ధ్రువ' సినిమాకి విలన్ గా అరవింద్ స్వామి ఎంత ప్లస్ అయ్యాడనే విషయం తెలిసిందే. అందువలన ఆయననే సంప్రదించే ఆలోచనలో ఉన్నారని అనుకుంటున్నారు. ఇందులో వాస్తవమెంతనే విషయాన్ని అలా ఉంచితే ప్రస్తుతం అరవిందస్వామి మాత్రం ఫుల్ బిజీ. ఆయన చేతిలో అరడజను తమిళ సినిమాల వరకూ ఉన్నాయంటేనే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు.

# మహేష్ తర్వాత పవన్ ని లాక్ చేసిన గురూజీ



సూపర్ స్టార్ మహేష్ తో ప్రస్తుతం త్రివిక్రమ్ లాక్ అయిన సంగతి తెలిసిందే. స్క్రిప్టు పనుల్ని వేగంగా పూర్తి చేసి సెట్స్ కెళ్లేందుకు రెడీ అవుతోంది టీమ్. కోవిడ్ వేవ్ వల్ల కొంతకాలం వేచి చూడాల్సిన పరిస్థితి. ఇదిలా ఉంటే గురూజీ మరో సినిమాని కూడా లాక్ చేసేశారని టాక్ వినిపిస్తోంది. మహేష్ తర్వాత వెంటనే పవన్ తో మొదలెట్టేస్తారని కూడా గుసగుస వేడెక్కించేస్తోంది. పవన్ ప్రస్తుతం హరిహర వీరమల్లు.. అయ్యప్పనుమ్ కోషియం రీమేక్ రెండిటితో బిజీ. ఇవి పూర్తవ్వగానే గురూజీ కోసం రెడీ కావాల్సి ఉంటుందట. అయ్యప్పనుమ్ కోషియంకి త్రివిక్రమ్ మాటలు అందించి స్క్రిప్టును కోఆర్డినేట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే పవన్ తో చేసేది కోబలి స్క్రిప్టేనా కాదా అన్నది తేలలేదు. ఇకపోతే ఈ సినిమాని హారిక బ్యానర్ లో తెరకెక్కించే వీలుంటుంది. మహేష్ తో త్రివిక్రమ్ సినిమాని ఇదే బ్యానర్ లో తెరకెక్కిస్తున్నారు.

# 'శేఖర్' ఎటు వెళ్లాడు? 'మర్మాణువు' ఏమైంది?



రాజశేఖర్ కి యాక్షన్ హీరోగా .. ఫ్యామిలీ హీరోగా మంచి క్రేజ్ ఉంది. ఆ మధ్య వరుస పరాజయాలతో సతమతమైపోయిన ఆయన ఆ తరువాత 'గరుడ వేగ'తో ఊపిరి పీల్చుకున్నారు. కొత్త కాన్సెప్ట్ తో 'కల్కి' సినిమా చేశారు. భారీ బడ్జెట్ తో నిర్మితమైన ఈ సినిమా ఆశించినస్థాయిలో ఆడలేదు. అప్పటి నుంచి రాజశేఖర్ మంచి కథల కోసం వెయిట్ చేస్తూ వచ్చారు. రొటీన్ గా భిన్నంగా ఉండే సినిమాలు చేయాలనే ఉద్దేశంతో వైవిధ్యభరితమైన కథలపైనే ప్రత్యేక దృష్టిపెట్టారు. సరైన కథను వెతికి పట్టుకోవడంలోనే కొంతకాలం గడిచిపోయింది. దానికి లాక్ డౌన్ కూడా తోడైంది. ఈ సమయంలో రాజశేఖర్ కూడా కథలను సెట్ చేసుకునే ఉంటారని అభిమానులు అనుకున్నారు. అలాగే ఆయన పుట్టిన రోజున రెండు సినిమాలకి సంబంధించిన ప్రకటనలు వచ్చాయి. ఒక సినిమా 'శేఖర్' అయితే మరొకటి 'మర్మాణువు'. లలిత్ దర్శకత్వంలో 'శేఖర్' రూపొందుతుండగా ఈ థ్రిల్లర్ మూవీకి ఎమ్ ఎల్ వి సత్యనారాయణ నిర్మిస్తున్నారు. ఇక 'మర్మాణువు' టైటిల్ కి మంచి రెస్పాన్స్ వచ్చింది. 'కేరాఫ్ కంచర పాలెం' .. 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకటేశ్ మహ ఈ సినిమాకి దర్శకత్వం చేస్తున్నట్టుగా చెప్పారు. అయితే కరోనా ఉధృతి పెరగడానికి ముందు కూడా ఈ సినిమా నుంచి ఎలాంటి అప్ డేట్లు లేవు. ఏ సినిమా ఎంతవరకూ వచ్చిందనేది తెలియదు. ఆ సినిమాల విషయాలు .. విశేషాలు తెలుసుకోవాలనే కుతూహలంతో అభిమానులు ఉన్నారు. మరి మేకర్స్ ఏమైనా స్పందిస్తారేమో చూడాలి.

## దళపతితో టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సినిమా..?



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్.. ఈ ఏడాదిని మాస్టర్ లాంటి బ్లాక్ బస్టర్ మూవీతో ప్రారంభించాడు. మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి విలన్ రోల్ పోషించిన మాస్టర్ మూవీ విజయ్ కెరీర్ లోనే హైయెస్ట్ కలెక్షన్స్ నమోదు చేసింది. అయితే మాస్టర్ తర్వాత చిన్న విరామం తీసుకొని దళపతి విజయ్ ఇటీవలే తన 65వ సినిమా మొదలుపెట్టాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్నటువంటి ఆ భారీ సినిమాను నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కిస్తున్నాడు. సన్ పిక్చర్స్ వారు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో విజయ్ సరసన స్టార్ హీరోయిన్ పూజాహెగ్డే హీరోయిన్ గా నటిస్తోంది. ఇదిలా ఉండగా.. ప్రస్తుతం దళపతి తదుపరి సినిమాలు కూడా ఇండస్ట్రీ వర్గాలలో.. సోషల్ మీడియాలో చర్చలకు దారితీస్తున్నాయి. తాజాగా దళపతి విజయ్ టాలీవుడ్ దర్శకుడుతో స్ట్రెయిట్ తెలుగు సినిమాకు ఓకే చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఎందుకంటే విజయ్ కి తెలుగు రాష్ట్రాలలో కూడా మంచి ఫ్యాన్ బేస్ ఉంది. ఆ ఉద్దేశంతోనే స్ట్రెయిట్ తెలుగు సినిమా చేసి ప్రేక్షకులకు మరింత దగ్గరవ్వాలని ఆలోచనలో ఉన్నాడట. అందుకే టాలీవుడ్ డైరెక్టర్ కథను ఓకే చేసినట్లు టాక్ నడుస్తుంది. తాజాగా సమాచారం ప్రకారం.. ఇటీవలే డైరెక్టర్ వంశీ పైడిపల్లి విజయ్ కి ఓ స్క్రిప్ట్ వినిపించడం జరిగిందట. ఆ స్క్రిప్ట్ నచ్చడంతో విజయ్ సానుకూలంగా స్పందించి స్క్రిప్ట్ రెడీ చేయాలనీ కోరినట్లు తెలుస్తుంది. గత ఏడాదిన్నర కాలంగా డైరెక్టర్ వంశీ పైడిపల్లి ఏ హీరోతో కూడా సినిమా ఓకే చేసుకోలేదు. 2019 మహర్షి తర్వాత వంశీ నుండి ఒక సినిమా కూడా రాలేదు. మరి మొత్తానికి టాలీవుడ్ విడిచి తమిళ స్టార్ హీరోని బాగానే లైన్ లో పెట్టాడంటూ ఇండస్ట్రీలో టాక్. ఈ సినిమాను దిల్ రాజు నిర్మించనున్నాడని సినీవర్గాలు చెబుతున్నాయి. కానీ ఈ సినిమా స్క్రిప్ట్ పూర్తయ్యాక హీరో మరోసారి వినాల్సి ఉంటుంది. ప్రస్తుతం విజయ్ కమిట్మెంట్ ఇచ్చిన సినిమాలు కంప్లీట్ చేసాక ఈ సినిమా పట్టాలెక్కనుందేమో చూడాలి. ప్రస్తుతం విజయ్ చేతిలో డైరెక్టర్ నెల్సన్ సినిమాతో పాటు మాస్టర్ ఫేమ్ లోకేష్ కనగరాజ్ సినిమా కూడా ఉంది. ఈ సినిమా పై మరింత క్లారిటీ రావాలంటే కొద్దీకాలం ఆగాల్సిందే.


మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com